సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | ఆదివారం 31 మే 2026

సంపుటి: 17 | సంచిక: 153
పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Vijayawada.


## ఇరాన్ వద్ద ఎప్పటికీ అణ్వాయుధాలు ఉండకూడదు

- హర్మూజ్‌ను పూర్తిగా తెరవాలి: ట్రంప్ డిమాండ్
- అమెరికా వైఖరిని తీవ్రంగా తిరస్కరించిన ఇరాన్
- ట్రంప్ అధ్వర్యంలో సిట్యుయేషన్ రూమ్ సమావేశం



హైదరాబాద్,మే30(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్వహించిన కీలక సిట్యుయేషన్ రూమ్ సమావేశం అనంతరం కూడా అమెరికా- ఇరాన్ మధ్య ఒప్పందంపై ఎలాంటి తుది నిర్ణయం వెలువడలేదు. ఇరాన్‌కు సంబంధించిన అంశాలపై ఫైనల్ డిటర్మినేషన్ తీసుకునేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ట్రంప్ ముందుగానే ప్రకటించడంతో అంతర్జాతీయంగా ఆసక్తి

మిగతా 2 లో..






## ఇష్టారీతిన కూల్చివేతలా?

నోటీసులివ్వకుండా కూల్చివేయడమేంటి?
ఎస్వీఎన్ కన్‌స్ట్రక్షన్ లో బోర్డులు తొలగించండి
హైడ్రాపై ఆగ్రహించిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్,మే30(సాక్ష్యం): కూకట్‌పల్లిలోని ఎస్వీఎన్ కన్‌స్ట్రక్షన్‌కు హైకోర్టులో ఊరట లభించింది. హైడ్రా నోటీసులివ్వకుండా కూల్చివేయడంపై

మిగతా 2 లో..




## మరోమారు ఉగ్రదాడులకు యత్నం

9మందిని అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు

న్యూఢిల్లీ,మే30(సాక్ష్యం): దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులను సిద్ధమైన 9 మందిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నిందితులకు

మిగతా 2 లో..



## కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

ప్రాజెక్టు మరమ్మత్తులపై ఎందుకీ తాత్సారం
ప్రభుత్వం తీరుపై బండారు దత్తాత్రేయ విమర్శలు

పెద్దపల్లి,మే30(సాక్ష్యం): లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన

మిగతా 2 లో..

# నా సవాలుకు సిద్ధమా?

## మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

- ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పుకుంటా
- లేఏకుంటే బీఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా
- రైతుల ముసుగులో లబ్ధికి కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం
- కొనకపోతే బీజేపీ ఎంపీల ఇళ్లముందు ధాన్యం పోస్తాం
- హరీశ్‌రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ కొనసాగిస్తే బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ రైతుల ముసుగులో రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నామని, ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నామని అన్నారు. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందని, దేశంలోనే మొదటిసారిగా ఎక్కడాలేని విధంగా రైతు డిస్కం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.



హైదరాబాద్,మే30(సాక్ష్యం): తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి

మిగతా 5 లో..

## ఎస్ఐఆర్‌పై విమర్శలు సరికాదు

- సర్ తో అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితా
- పూర్తి పారదర్శకతతో ఓటర్ల జాబితా సిద్ధం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు





హైదరాబాద్,మే30(సాక్ష్యం): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న వేళ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒకటని అభిప్రాయపడ్డారు. రేయింబవళ్లు ప్రతికూల ఒత్తిళ్లు ఎదురవుతున్నప్పటికీ పూర్తి పారదర్శకతతో ఓటర్ల

మిగతా 5 లో..

## గ్రీన్‌కార్డు దరఖాస్తు దారులకు ఊరట

నిబంధనలపై అమెరికా యూటర్న్

వాషింగ్టన్,మే30(సాక్ష్యం): శాశ్వత నివాస హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లాలని ఇటీవల ప్రకటించిన అమెరికా ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. ఆ నిబంధన అందరికీ వర్తించదని, దరఖాస్తును బట్టి ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం

మిగతా 5 లో..



# రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

## బలమైన ధూళితో కమ్ముకున్న చీకట్లు

## భాయందోళనలకు గురైన ప్రజలు

జయపుర,మే30(సాక్ష్యం): రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది. థార్ ఎడారి నుంచి వీచిన బలమైన గాలుల కారణంగా ఆకాశమంతా ఇసుక రేణువులు కమ్ముకొని, పగటిపూటే ఒక్కసారిగా చీకట్లు ముసురుకోవడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా పశ్చిమ రాజస్థాన్‌లోని చురు,

మిగతా 2 లో..

## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్

కర్నాటక సీఎల్‌పీ నేతగా డీకే ఏకగ్రీవ ఎన్నిక

3న సీఎంగా ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం

సీఎల్‌పీ నేతగా ప్రతిపాదించిన సిద్దరామయ్య



బెంగళూరు,మే30(సాక్ష్యం): కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్‌పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను

మిగతా 5 లో..

## పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం

- సీబీఎస్ఈ మూల్యంకలనంలో లోపాలు దారుణం
- అసమర్ధ వ్యవస్థలపై దేశాన్ని నిర్మించలేమన్న కేటీఆర్
- విద్యార్థులకు అండగా పోరాడుతామని ప్రకటన



హైదరాబాద్,మే30(సాక్ష్యం): దేశంలో నీట్ పరీక్షల అక్రమాలపై రేగిన వివాదం ఇంకా చల్లబడకముందే, భారతీయ విద్యా వ్యవస్థ ప్రతిష్టను మరింత మసకబారుస్తూ సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల వివాదం తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవలే విడుదలైన సీబీఎస్ఈ ఫలితాలలో డిజిటల్ మూల్యాంకనం లోపాల కారణంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ మార్కుల తారుమారు వ్యవహారం దేశవ్యాప్తంగా దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనలో ముంచెత్తింది. ఈ నేపథ్యంలో

మిగతా 5 లో..

## తెలుగు రాష్ట్రాల్లో తగ్గని ఎండల తీవ్రత

ఎల్‌నినోతో ఆలస్యం కానున్న రుతుపవనాలు

హైదరాబాద్,మే30(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల్లో ఎండలకు తోడు, వడగాలులు కూడా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అడపాదడపా కొన్ని చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు పడుతున్నా, మొత్తంగా ఎండలు మాత్రం శాంతించడం లేదు. రుతుపవానలు కూడా ఆలస్యం అవుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'సూపర్ ఎల్‌నినో' ప్రభావంతోజూన్ 1 నుంచి అక్టోబర్ వరకు నైరుతి సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదయ్యే

మిగతా 5 లో..



# సంపాదకీయం

## జనాభా కాదు..మౌళిక వసతులు ఆలోచించండి!

దేశంలో ప్రస్తుతం ఉన్న జనాభాకే సరైన మౌలిక సదుపయాలు లేవు. విద్య,వైద్యం అందించే స్థితిలో ప్రభుత్వాలు లేవు. అలాగే నిత్యావసరాలు అందడం లేదు. ఉండడానికి ఇల్లు లేదు. దేశంలో అత్యధిక జనాభాకు కనీస గూడు కూడా కరువే. ఘనత వహించిన పాలకులు తీరు కారణంగా ప్రజలు నానా అగచాట్లు పడుతున్నా పాలకులకు పట్టింపు లేదు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా, వాటిని సకాలంలో సేకరించే యంత్రాంగం లేదు. ఉన్న జనాభాను పనులకు ఉపయోగించుకునే తెలివి లేకుండా పోయింది. ఇదంతా కూడా కేవలం వ్యవస్థాగత లోపంతో పాటు, పాలకులకు చిత్తశుద్ది లేకపోవడం, పరిపాలనానుభవం లేకపోవడం ప్రధాన కారణంగా చూడాలి. ఇలాంటి సమయంలో ఈ మధ్య ఏపి సిఎం చంద్రబాబు పిల్లలను కనండి.. డబ్బులు పడేస్తాను అంటూ ప్రచారంతో ఊదరగొడుతున్నారు. తను ఒక్క కొడుకును కన్నాడు. తన కొడుకు లోకేశ్ కూడా ఒక్క పిల్లాడిని కని మిన్నకున్నారు. చంద్రబాబు పిలుపు ఇంటికి పనికిరాదా అన్నది చెప్పాలి. కనీస మౌళిక వసతులు కల్పించకుండా చంద్రబాబు పనిచేస్తున్నారా అన్నది చెప్పాలి. ఇవేవీ కల్పించ కుండా పిల్లలను కని పడేసితే వారికి తిండి,బట్ట, చదువుసంధ్యా, వైద్యం ఎవరు అందిస్తారో చెప్పాలి. ఇందుకు గ్యారెంటీ ఇవ్వగలరా అన్నది చెప్పాలి. ఇప్పుడున్న పిల్లలకు ఈ రకమైన వసతులు కల్పించడానికి ఏం చేస్తున్నారో చంద్రబాబుతో సహా పాలకులంతా ప్రకటించాలి. దేశాన్ని అభివృద్ది వైపు తీసుకుని వెళ్లే బదులు ఇలా తిరోగమనం వైపు తీసుకుని వెళ్లే యత్నంలో రాజకీయ కోణం తప్ప మరోటి లేదు. జనాభా నియంత్రణ లేకపోవడంతో దేశంపై ఎంతగా భారం పడుతుందో చెప్పడం లేదు. ప్రజలు త్యాగాలు చేస్తుంటే... నాయకులు భోగాలు అనుభవిస్తున్నారు. కేవలం సీట్లు పెంచుకోవడం అన్న ధ్యాస తప్ప మరోటి లేదు. జనాభా పెరిగితే రేపటి అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లలో కోత ఉండదన్న దురుద్దేశం ఇందులో దాగి ఉందనడంలో సందేహం లేదు. దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల రేటు గణనీయంగా తగ్గిన కారణంగా నియోజక వర్గాల పునర్విభజన జరిగితే, నష్టపోతాం కనుక జనాభాను పెంచాల్సి ఉందని,అందుకు మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలని చంద్రబాబు నాయుడు సెలవిచ్చారు. అక్కడకు వెళ్లినా , కార్యక్రమం ఏదైనా జనాభా పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కనే మహిళలకు, పిల్లలకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటించారు. మూడవ సంతానానికి రూ.30 వేలు, నాల్గవ సంతానానికి రూ.40 వేలు నగదు సహాయం చేస్తామని, ఆర్థికాభివృద్ధి బాగుంటే మరింత ఎక్కువ ఇవ్వడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. అసలు ఈ పిల్లలను కనడానికి కనీసం ఆస్పత్రి సౌకర్యాలు లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. ముందుగా ఆయా గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా రావడం లేదు. ఎవరి ప్రయోజనాల కోసం మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలో చెప్పాలి. పిల్లను కనడం వల్ల వచ్చే సౌలభ్యం ఏమిటో చెప్పాలి. ఈ ప్రోత్సాహకాలు ప్రకటించడం ద్వారా గ్రామీణ మహిళల కుటుంబాల్లో డబ్బు కోసం ఒత్తిడి పెరుగుతోంది. ఈ విషయం చంద్రబాబు గ్రహించినట్లు లేదు.ప్రోత్సాహకాలు మాత్రమే మహిళలు ఆరోగ్యంగా, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి, పిల్లలు సురక్షితమైన వాతావరణంలో పెరగడానికి అవకాశాలు కల్పిస్తాయని భరోసా ఇవ్వగలరా అన్నది చెప్పాలి. కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రామికులను సరఫరా చేయడానికి, మహిళలను ఇంటికి పరిమితం చేయడానికి మాత్రమే ఇది ఉపయోగ పడుతుంది. దేశ జనాభా ఇప్పటికే విపరీతంగా పెరిగింది. బాల్యం అంతా వెట్టిలో సాగుతోంది. జనాభా పెరుగుదల దేశంలో అసమానతలను పెంచింది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అభద్రత, హింస, అత్యాచారాలు, అశాంతి పెరిగినట్లుగా అన్ని గణాంకాలు, నివేదికలు తెలియచేస్తున్నాయి. మహిళల విద్య, ఉపాధి, పౌష్టికతకు సంబంధించిన అంశాలలో వెనకబడుతున్నాం. ఇటువంటి దుర్భర పరిస్థితులలో ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని సూచించడం ద్వారా గ్రామీణ కుటుంబాల్లో భారం మోపడం తప్ప మరోటి కాదు. పిల్లను కనడానికి సరైన ఆస్పత్రులు లేవు. పెంచడానికి సరైన భద్రత లేదు. పెంచిన తరవాత చదివించేం దుకు సరైన పాఠశాలలు లేవు. వారిని సమర్థులైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అనువైన వాతావరణం లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే మహిళలు పిల్లల్ని కనే క్రమంలో శారీరక, మానసిక మార్పులు, ఒత్తిళ్లకు లోనుకావాల్సి ఉంటుంది. వాటిని అధిగమించడానికి అవసరమైన వైద్యం ఎక్కువ శాతం మహిళలకు అందుబాటులో లేదు. మరీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన మహిళలకు ఇలాంటి సమస్య ఎక్కువ. డోలీ లేకుండా గర్భిణిని తరలించే సౌకర్యం కల్పించని పాలకులు ఇఇ గుర్తుకు రావడం లేదు. సమాజంలో మార్పులు వస్తున్నా, ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగినా ఇంకా మహిళలు అణచివేతకు గురవుతున్నారు. 21 ఏళ్లు నిండినప్పటి నుంచి మహిళల మీదపెళ్లి ఒత్తడి పెరుగుతంది. పెళ్లి అయితే పిల్లలను కనమని ఒత్తిడి కుటుంబ సభ్యుల నుంచి ఉంటుంది. ఇక ప్రోత్సాహకాలు ఇస్తున్నారంటే ఆ ఒత్తిడి మరింత తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే చాలా మంది మహిళలు కెరీర్, కుటుంబం రెండింటిని బ్యాలెన్స్ చేసుకోవడంలో అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారు. వెనకటికి లాగా ఉమ్మడి కుటుంబాలు లేవు. నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు అందరికీ అందుబాటులో ప్రభుత్వ అజమాయిషీలో తీసుకుని రావడంపై ముందుగా పాలకలు దృష్టి సారించాలి. ఇస్తామన్న ప్రోత్సాహక డబ్బు ఇందుకోసం వెచ్చించాలి. అందరూ ఉపాధిని హక్కుగా పొందగలిగేలా పరిస్తితిని సృష్టించాలి. స్కూళ్లతో పాటు ఆటస్థలాలు, పార్కులు, సాంస్కృతిక వికాసం కోసం లైబ్రరీలు, పాటలు, డాన్సులు నేర్పే సంస్థలను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. అప్పుడు జనాభా నియంత్రణను ఎవ్వరు కూడా పాటించరు.

## ఇరాన్ వద్ద ఎప్పటికీ అణ్వాయుధాలు ఉండకూడదు

మొదటిపేజీ తరువాయి..

నెలకొంది. అయితే దాదాపు రెండు గంటల పాటు సాగిన సమావేశం ముగిసిన తర్వాత కూడా వైట్ హౌస్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.సమావేశం అనంతరం వైట్ హౌస్ అధికారి విడుదల చేసిన ప్రకటనలో, "అమెరికా ప్రయోజనాలకు అనుకూలంగా ఉండే, అధ్యక్షుడు ట్రంప్ నిర్దేశించిన రెడ్ లైన్స్‌ను సంతృప్తిపరిచే ఒప్పందానికే ఆయన అంగీకరిస్తారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధం కలిగి ఉండకూడదు" అని పేర్కొన్నారు.



ఇదే సమయంలో ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇరాన్‌కు పలు షరతులు విధించారు. ఇరాన్ అణ్వాయుధాలు లేదా అణుబాంబు తయారీ దిశగా ఎప్పటికీ వెళ్లబోదని స్పష్టంగా అంగీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తక్షణమే అన్ని రకాల సుంకాలు లేకుండా రెండు దిశల్లోనూ నౌకా రాకపోకలకు తెరవాలని సూచించారు. జలసంధిలో ఎక్కడైనా సముద్ర గనులు (వాటర్ మైన్స్) మిగిలి ఉంటే వాటిని వెంటనే నిర్వీర్యం చేయాలని ట్రంప్ అన్నారు. ఇప్పటికే అమెరికా నౌకాదళం అనేక మైన్లను పేల్చి తొలగించిందని, మిగిలిన వాటిని ఇరాన్ తొలగించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా నావికా దిగ్బంధనం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన నౌకలు తిరిగి ప్రయాణాలు ప్రారంభించవచ్చని కూడా ట్రంప్ తెలిపారు. అయితే అమెరికా వైఖరిని ఇరాన్ తీవ్రంగా తిరస్కరించింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ, "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌కు మస్ట్ అనే భాషతో ఎవరూ ఆదేశాలు ఇవ్వలేరు. 47 సంవత్సరాల క్రితమే ఆ విధమైన భాషకు మేము వీడ్కోలు చెప్పాం. ఇరాన్ జాతీయ ప్రయోజనాలు, హక్కులను దృష్టిలో పెట్టుకుని మా నిర్ణయాలను మేమే తీసుకుంటాం" అని స్పష్టం చేశారు.

అమెరికా-ఇరాన్ మధ్య 60 రోజుల అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరే అవకాశాలపై వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో కూడా బఘాయి స్పందించారు. కాల్పుల విరమణను కొనసాగించేందుకు ఈ ఒప్పందం రూపొందించారని వస్తున్న కథనాలను ఆయన ధ్రువీకరించలేదు. ముఖ్యంగా అణు కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై అమెరికాతో ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టంచేశారు. "అణు అంశంపై మాకు ఎలాంటి చర్చలు లేవు" అని ఆయన ప్రకటించారు. ఇది ట్రంప్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలకు పూర్తి భిన్నంగా ఉంది. ఇరాన్ యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని కొనసాగించి అణ్వాయుధాల అభివృద్ధి చేయడం అమెరికా అంగీకరించదని ట్రంప్ పలుమార్లు స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధి అంశంపై కూడా ఇరాన్ తన వైఖరిని వెల్లడించింది. ఈ జలసంధి ఇరాన్, ఒమన్ దేశాల ప్రాదేశిక జలాల్లో ఉందని, తీర ప్రాంత దేశాల భద్రతా ప్రయోజనాలు కాపాడుతూ అంతర్జాతీయ నౌకాయానానికి భరోసా కల్పించే విధానాలు అవసరమని బఘాయి తెలిపారు. ఇదిలా ఉండగా హోర్ముజ్ జలసంధి నిర్వహణ కోసం ఇటీవల ఏర్పాటైన పర్షియన్ గల్ఫ్ స్టేట్ అథారిటీ (పీజీఎస్ఏ)పై అమెరికా ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ వాణిజ్య నౌకల నుంచి అక్రమ రుసుములు వసూలు చేస్తోందని, ఆ నిధులు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌కు చేరుతున్నాయని అమెరికా ఆరోపించింది. ఈ నేపథ్యంలో అమెరికా ట్రెజరీ శాఖ పీజీఎస్ఏను ప్రత్యేక ఆంక్షల జాబితాలో చేర్చింది.అమెరికా చర్యలను పీజీఎస్ఏ తీవ్రంగా ఖండించింది. యుద్ధం, దౌత్యం ద్వారా హర్మూజ్ జలసంధిపై నియంత్రణ సాధించలేకపోయిన అమెరికా ఇప్పుడు ఆంక్షల ద్వారా అదే లక్ష్యాన్ని సాధించాలనుకుంటోందని విమర్శించింది. అయితే తమ కార్యకలాపాలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతాయని స్పష్టం చేసింది. "పర్షియన్ గల్ఫ్, ఒమన్ సముద్ర జలాల్లో అమెరికా ప్రేరేపిత చర్యలు కొనసాగుతున్నప్పటికీ, శత్రుత్వం లేని నౌకలకు అనుమతులు జారీ చేస్తూ నౌకాయానాన్ని సులభతరం చేసే పనిని మేము కొనసాగిస్తాం" అని పీజీఎస్ఏ వెల్లడించింది. మరోవైపు అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ, హర్మూజ్ జలసంధిలో టోల్ విధించే ఆలోచన ఒమన్‌కు లేదని ఆ దేశం తమకు హామీ ఇచ్చిందన్నారు. అలాగే ఇరాన్‌పై ఎకనామిక్ ఫ్యూరీ పేరుతో కొనసాగిస్తున్న ఆర్థిక ఒత్తిడిని మరింత తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఇక ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బఘర్ ఘలిబాఫ్ కూడా అమెరికాపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ""అమెరికా మాటలను లేదా హామీలను మేము నమ్మం. చర్యలే మాకు ప్రమాణం. ఎదుటి పక్షం చర్యలు తీసుకునే వరకు మేము ఎలాంటి నిర్ణయం తీసుకోం. చర్చల కంటే క్షిపణుల ద్వారానే మేము రాయితీలు సాధించాం" అని వ్యాఖ్యానించారు.

## మరోమారు ఉగ్రదాడులకు యత్నం

మొదటిపేజీ తరువాయి..

సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని అన్నారు. వారి నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అణుకేంద్రాలు, ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు, పవర్‌ఎ÷-లాంట్ వంటి కీలకమౌలిక వసతులను ఈ ఉగ్రవాదులు టార్గెట్ చేశారని పోలీసులు తెలిపారు. భద్రతా దళాలను కూడా వారు టార్గెట్ చేసే యోచనలో ఉన్నారని అన్నారు. ఉగ్రమూకపై



గత కొంతకాలంగా నిఘా పెట్టి తాజాగా అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ కుట్రలో పాక్ పాత్ర ఏ మేరకు ఉందీ అనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. నిధులు ఎవరు ఇస్తున్నారో? ఈ ముఠాకు విదేశీ హ్యాండ్లర్లు ఎవరో? తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న సమాచారం నడుమ అక్కడి పోలీసులు అప్రమత్తంగా ఉంటున్నారు. నిఘా వర్గాల, కేంద్ర పారామిలిటరీ దళాలతో సమన్వయంతో అన్ని జిల్లా యూనిట్స్ హైఅలర్ట్‌లో ఉంటున్నాయి. ఇక గతేడాది ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 15 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులందరూ ఉన్నత విద్యావంతులు కావడంతో పోలీసులు వైట్ కాలర్ ఉగ్రవాదంపై కూడా గట్టి నిఘా పెట్టారు.

## ఏసీబీకి చిక్కిన సైబర్ సెక్యూరిటి ఇన్‌స్పెక్టర్

హైదరాబాద్,మే30(సాక్ష్యం): సైబర్ నేరగాళ్ల ఆట కట్టించాల్సిన పోలీసే అడ్డంగా లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కాడు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బత్తుల మహేందర్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ పట్టుబడ్డాడు. ఒక సైబర్ మోసం కేసులో బాధితుడి కుటుంబ సభ్యులను ఇరికించకుండా ఉండాలంటే... ఏకంగా 9 లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ మహేందర్ డిమాండ్ చేశాడు. ఇందులో భాగంగా బాధితుడి నుంచి ఇప్పటికే ఐదు లక్షల రూపాయల నగదును గుట్టుచప్పుడు కాకుండా వసూలు చేశాడు. మిగిలిన 4 లక్షల రూపాయల కోసం బాధితుడిని మరోసారి బెదిరింపులకు గురిచేశాడు. దీనితో విసిగిపోయిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ ప్రకారం...శనివారం ఇన్‌స్పెక్టర్ మహేందర్ మిగిలిన 4 లక్షల రూపాయల లంచం డబ్బును తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ అరెస్ట్ అనంతరం అతడి అధికారిక నివాసంలో ఏసీబీ అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో లెక్కల్లో చూపని 13 లక్షల రూపాయల భారీ నగదుతో పాటు, పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలు, కీలకమైన ఆస్తి పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ మహేందర్ వెనకాల ఉన్న అక్రమ ఆస్తులపై ఏసీబీ అధికారులు మరింత లోతైన విచారణను కొనసాగిస్తున్నారు.

**CHANGE OF NAME**

I, **AJMATH,** formerly known as **MOHAMMED AZMATH KHAN, son of Late Mohammed Hussain Khan,** aged about 69 years, Government Retired Employee, residing at House No. 33-5-86, Laxmipur, Thimmapur Haveli, Khila Warangal Mandal, Hanamkonda District, Telangana, hereby declare that the names **"MOHAMMED AZMATH KHAN"** and **"AJMATH"** refer to one and the same person, i.e., myself. Henceforth, I shall be known and identified as **"AJMATH"** for all legal, official, and other purposes.

# రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

మొదటిపేజీ తరువాయి..

బీకనీర్, హనుమాన్‌గఢ్, గంగానగర్ జిల్లాలపై ఈ తుపాను ప్రభావం తీవ్రంగా చూపింది. చురూ పరిసర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో భీకరమైన ఈదురు గాలులు వీచాయి. భారీ ఎత్తున లేచిన ఇసుక మేఘాలు యావత్ ప్రాంతాన్నీ చుట్టేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తీవ్రమైన ఇసుక తుపాను ముగిసిన వెంటనే వాతావరణం చల్లబడింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, అంతకుముందు సంభవించిన ఇసుక తుపాను సృష్టించిన బీభత్సం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అంతకుముందు శుక్రవారం కూడా రాజధాని జైపూర్‌లో ఇలాంటి భీకర వాతావరణమే కనిపించింది. నిన్న ధోల్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మారుతున్న ఈ వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. జైపూర్‌లోని వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో ఈ తరహా ఇసుక తుఫానులు, ఈదురు గాలులతో కూడిన వాతావరణం మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇసుక తుఫాన్ కారణంగా రోడ్లు, వీధులు, హైవేలపై మొత్తం చీకటి కమ్మేసింది. బికనీర్ నగరం మొత్తం ఇసుక పొగతో నిండిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. స్థానికులు ఇళ్లు నుంచి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. ఇసుక దుమ్ముతో కూడిన గాలులు తీవ్రమవడంతో ఆ ప్రాంతంలో స్థానికులు భయంతో వణికిపోయారు. ఇసుక తుఫాన్ , తీవ్రమైన గాలులతో నగరంలో సాధారణ జన జీవనం ఒక్కసారిగా స్థంభించిపోయింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కు నిలిచిపోయింది. షాపులు మూసివేశారు దుకాణదారులు. కొన్నిచోట్ల చెట్లు విరిగిపడ్డాయి.



**డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్**

Deccan Healthcare Limited · StayWoW

6-3-347/17/5/A1 బ్యాక్ పొజిషన్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ తెలంగాణ-500082
CIN: L72200TG1996OLC024351 • ఇమెయిల్: mailto@deccanhealthcare.co.in • వెబ్‌సైట్: www.deccanhealthcare.co.in

మార్చి 31, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి సంబంధించిన ఏకీకృత ఆడిట్ ఆర్థిక ఫలితాల నివేదిక (EPS మినహా రూ.లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | త్రైమాసిక ముగింపు | | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|
| | | 31.03.2026 ఆడిట్ చేసిన | 31.12.2025 ఆడిట్ చేయని | 31.03.2025 ఆడిట్ చేసిన | 31.03.2026 ఆడిట్ చేసిన |
| 01 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 2097.52 | 1739.38 | 2074.72 | 8190.48 |
| 02 | కాలానికి నికర లాభం / (నష్టం) (పన్నుకు ముందు మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ అంశాలు) | 36.70 | 133.94 | 23.49 | 326.57 |
| 03 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) | 36.70 | 133.94 | 23.49 | 326.57 |
| 04 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన అసాధారణ మరియు / లేదా అసాధారణ అంశాలు) | 33.40 | 100.25 | 12.35 | 248.76 |
| 05 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | (12.54) | 3.80 | 15.28 | (1.13) |
| 06 | పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్ | 2474.92 | 2474.92 | 2342.55 | 2474.92 |
| 07 | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా గత సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్ షీట్‌ప్రకారం) | ----- | ----- | ----- | ----- |
| 08 | ఒక్కో షేరుకు సంపాదన (త్రైమాసికం / సంవత్సరం / ముగిసిన కాలానికి వార్షికంగా లెక్కించబడలేదు) | | | | |
| | ఎ: బేసిక్ | 0.14 | 0.41 | 0.05 | 1.01 |
| | బి: డైల్యూటెడ్ | 0.14 | 0.41 | 0.05 | 1.01 |

గమనిక: (1) పైన పేర్కొన్న SEBI (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో దాఖలు చేయబడిన, మార్చి 31, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి సంబంధించిన వివరణాత్మక ఏకీకృత ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం. మార్చి 31, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి సంబంధించిన ఏకీకృత ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాల పూర్తి రూపం స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అయిన www.bseindia.com లో మరియు కంపెనీ వెబ్‌సైట్ అయిన www.deccanhealthcare.co.in లో అందుబాటులో ఉంది.
(2) స్టాండ్‌అలోన్ మరియు ఏకీకృత ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలను మే 30, 2026న జరిగిన సమావేశంలో ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు మే 30, 2026న జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఇవి ఆమోదించబడ్డాయి.

స్వతంత్ర ప్రాతిపదికన ఆర్థిక ఫలితాల యొక్క ముఖ్య సంఖ్యలు (రూ.లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | త్రైమాసిక ముగింపు | | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|
| | | 31.03.2026 ఆడిట్ చేసిన | 31.12.2025 ఆడిట్ చేయని | 31.03.2025 ఆడిట్ చేసిన | 31.03.2026 ఆడిట్ చేసిన |
| 01 | టర్నోవర్ | 2026.49 | 2303.20 | 2082.12 | 8917.10 |
| 02 | పన్నుకు ముందు లాభం / నష్టం | 24.78 | 128.76 | 24.72 | 305.58 |
| 03 | పన్ను తర్వాత లాభం / నష్టం | 22.75 | 95.07 | 13.60 | 229.05 |

ప్రదేశం : హైదరాబాద్
తేది : 30-మే-2026

డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్ కోసం
సం/- మోహక్ గుప్తా - డైరెక్టర్ - DIN: 03534904

## ఇష్టారీతిన కూల్చివేతలా?

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు ఆగ్రహించింది. ఎన్వీఎన్ కన్‌స్ట్రక్షన్ స్థలంలో హైడ్రా ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించాలని కోర్టు ఆదేశించింది. ఈనెల 25కు ముందున్న యథాతథ స్థితి కొనసాగించాలని ఆజ్ఞాపించింది. సెక్యూరిటీ రూమ్,




ఫెన్సింగ్, ప్రవేశద్వారం తిరిగి నిర్మించి ఇవ్వాలని ఆదేశించింది. ఎన్వీఎన్ కన్‌స్ట్రక్షన్ స్థలానికి విద్యుత్ కనెక్షన్ తిరిగి ఇవ్వాలని స్పష్టం చేసింది. ఉత్తర్వుల కాపీ అందిన 24 గంటల్లో చర్యలు చేపట్టాలని హైకోర్టు వెల్లడించింది. ఒకవేళ హైడ్రా చేయకపోతే ఎన్వీఎన్ కన్‌స్ట్రక్షన్ పునరుద్దరించుకోవచ్చని తెలిపింది. ఆ ఖర్చులను హైడ్రా అధికారుల సొంత ఖాతా నుంచి వసూలు చేసుకోవాలన్న చెప్పింది. కుంట అనడానికి ఆధారాలు లేవని నీటిపారుదలశాఖ అఫిడవిట్‌లో పేర్కొందని హైకోర్టు వెల్లడించింది.

## కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

మొదటిపేజీ తరువాయి..

మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

**ప్రుడెన్షియల్ షుగర్ కార్పోరేషన్ లిమిటెడ్**
CIN : L15432TG1990PLC032731
నమోదిత కార్యాలయం: "ఆకాష్ గంగ", 4వ అంతస్తు, ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా
మార్చి 31, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సర కాలానికి ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్) (రూ. లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | కన్సాలిడేటెడ్ త్రైమాసిక ముగింపు | | | కన్సాలిడేటెడ్ సంవత్సరం ముగింపు | | స్టాండ్ అలోన్ త్రైమాసిక ముగింపు | | | స్టాండ్ అలోన్ సంవత్సరం ముగింపు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 31.03.2026 ఆడిట్ చేసిన | 31.12.2025 ఆడిట్ చేయని | 31.03.2025 ఆడిట్ చేసిన | 31.03.2026 ఆడిట్ చేసిన | 31.03.2025 ఆడిట్ చేసిన | 31.03.2026 ఆడిట్ చేసిన | 31.12.2025 ఆడిట్ చేయని | 31.03.2025 ఆడిట్ చేసిన | 31.03.2026 ఆడిట్ చేసిన | 31.03.2025 ఆడిట్ చేసిన |
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 1,453.66 | 6,960.64 | 1,039.23 | 10,499.63 | 10,531.08 | 1,179.82 | 6,843.23 | 1,018.77 | 10,023.71 | 9,971.65 |
| 2 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం / (నష్టం) మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ అంశాలు# | 206.11 | 240.75 | 165.84 | 835.32 | 802.34 | 17.33 | 132.29 | 155.00 | 468.37 | 298.60 |
| 3 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం / (నష్టం) (అసాధారణ మరియు / లేదా అసాధారణ అంశాలు# తర్వాత) | 206.11 | 240.75 | 165.84 | 835.32 | 802.34 | 17.33 | 132.29 | 155.00 | 468.37 | 298.60 |
| 4 | పన్నుకు తర్వాత కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత#) | 150.27 | 177.28 | 109.40 | 616.40 | 574.07 | 12.97 | 99.00 | 101.58 | 350.49 | 210.47 |
| 5 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | | | | | | | | | | |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 |
| 7 | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) గత సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | | | | | | | | | | |
| 8 | ఒక్కో షేరుకు సంపాదన (ఒక్కొక్కటి రూ.10/-) (కొనసాగించే మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కోసం) | | | | | | | | | | |
| | - బేసిక్ | 0.47 | 0.55 | 0.34 | 1.91 | 1.78 | 0.04 | 0.31 | 0.31 | 1.09 | 0.65 |
| | - డైల్యూటెడ్ | 0.45 | 0.54 | 0.33 | 1.86 | 1.74 | 0.04 | 0.30 | 0.30 | 1.06 | 0.64 |

గమనిక:
ఎ) మార్చి 31, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి సంబంధించిన పైన పేర్కొన్న ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడ్డాయి మరియు మే 30, 2026న జరిగిన వారి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడ్డాయి.
బి) పైన పేర్కొన్న SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో దాఖలు చేయబడిన త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. త్రైమాసిక మరియు ఆర్థిక సంవత్సర ఫలితాల పూర్తి రూపం స్టాక్ ఎక్స్ఛేంజ్(ల) వెబ్‌సైట్లు (www.bseindia.com) మరియు (www.nseindia.com) లలో, అలాగే సదరు లిస్టెడ్ సంస్థ యొక్క కంపెనీ వెబ్‌సైట్ (www.prudentialsugar.com) లోనూ అందుబాటులో ఉంది.

ప్రుడెన్షియల్ షుగర్ కార్పోరేషన్ లిమిటెడ్ కొరకు
సం/- వినోద్ కుమార్ బైద్
ఛైర్మన్ & డైరెక్టర్
DIN: 00010142

ప్రదేశం: హైదరాబాద్
తేది:మే 30, 2026

## ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం

యాదాద్రి భువనగిరి,మే30(సాక్ష్యం): ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని నమిలే గ్రామ రైతులు శనివారం ఉదయం రాస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం నిల్వ ఉండిపోవడం, తూకం ప్రక్రియ ఆలస్యం కావడం, తరుగు పేరుతో ఇబ్బందులు పెట్టడం వంటి సమస్యలపై రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో రైతులు నమిలే క్రాస్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల నినాదాలతో ప్రాంతం మారుమోగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి వారాల తరబడి ఎదురుచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల భయంతో రాత్రింబవళ్లు ధాన్యం కుప్పల వద్దే కాపలా కాస్తున్నామని తెలిపారు. వర్షం కురిస్తే ధాన్యం తడిసి నాణ్యత దెబ్బతిని భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా సిబ్బంది లేకపోవడం, గన్నీ సంచుల కొరత, రవాణా వాహనాల సమస్యల కారణంగా కొనుగోళ్లు నెమ్మదిగా సాగుతున్నాయని రైతులు ఆరోపించారు. ధాన్యం తూకం వేసిన తర్వాత కూడా మిల్లులకు తరలించడంలో ఆలస్యం జరుగుతోందని, దీంతో కొత్తగా వచ్చే రైతుల ధాన్యం నిల్వ చేసేందుకు స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రాస్తారోకో కారణంగా కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే హామీలతో సరిపెట్టకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

## మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

### కాంగ్రెస్ పాలనలో రైతులు మోసపోయారు
### బిజెపి ప్రజల్లోకి వెళితే తప్ప ప్రభుత్వం మేల్కోలేదు
### కేంద్రాన్ని విమర్శించడం తప్ప చేసిందేమీ లేదు
### మీడియా సమావేశంలో మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్,మే30(సాక్ష్యం): మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళారులు, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల చేతిలో రైతులు విలవిల్లాడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేతకాని తనం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మంత్రులు ఏసీ రూముల్లో గడిపారని.. తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్ళే వరకు మేలుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం గతంలో ఎలా ఉండేదో ఇప్పుడు అలానే ఉందని విమర్శించారు. రైతుల దగ్గర నుంచి కేంద్రం నేరుగా కొనదు.. మీ దద్దమ్మ తనం కేంద్రం మీద మోపుతున్నారని మండిపడ్డారు. దొడ్డు బియ్యం పండించే రైతుల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రైతులతో ఆడుకుంటున్నాయని.. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కమిషన్లు, భూ దందాల మీద ఉన్న దృష్టి రైతుల మీద లేదని విమర్శించారు. ఆ మంత్రి ఎంత ఈ మంత్రి ఎంత కమిషన్ తీసుకున్నారు.. నేనెంత తీసుకోవాలని చర్చిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశ వ్యాప్తంగా విపరీతంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని.. ఎక్కడ గోదాంలు ఖాళీగా లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 'విదేశాలకు సప్లై చేయాలి అంటే ఫెస్టిసైడ్ వాడ కూడదు. క్షేత్ర స్థాయిలో ఆర్గానిక్ ఫార్మింగ్‌పై అవగాహన కల్పిస్తుందా? రైతుల ఉసురు తీసుకుంటుంది ఈ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్య ఎందుకు లేదు. 6 నెలల ముందు గన్ని బస్తాలు తెచ్చుకుంటే ఏమయ్యింది. ఇక్కడ పండే సన్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు సప్లై చేస్తున్నారు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. తక్కువ ధరకు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి ఇక్కడ నాశి రకం సన్న బియ్యాన్ని పేద ప్రజలకి అందిస్తున్నారు. పేదలను, రైతులను మోసం చేస్తున్నారు. అందరికీ కేంద్రాన్ని విమర్శించడం అలవాటు అయింది. ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణ నుంచి కేంద్రం తీసుకుంది. ఈ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని అనుకుంటుంది. ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ప్రధాని పదేపదే చెపుతున్నారు. ధాన్యం సేకరణపై కేంద్రం గతంలో 9 సార్లు పొడిగింపు ఇచ్చింది. ఎప్పుడూ ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయలేదు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారు. గతంలో బీఆర్ఎస్ అదే పని చేసింది. కేంద్రం ఇప్పటి వరకు ఇచ్చిన కోటను పూర్తి చేయలేదు. 52.24 లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రంతో ఒప్పందం జరిగింది. ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.

## పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక

### తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
### ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
### పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు
### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి
### ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన

హైదరాబాద్,మే30(సాక్ష్యం): పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ - గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనీల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు

### కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు
### ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటానన్న బాల్క

హైదరాబాద్,మే30(సాక్ష్యం): బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఎక్కడికీ పారిపోలేదు. తెలంగాణ భవన్‌లోనే ఉన్నా. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టారు. క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను టార్గెట్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. దానినే ప్రశ్నించా. మరోసారి నన్ను జైలుకు పంపాలని రేవంత్, వివేక్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నన్ను జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం' అని అన్నారు. బాల్క సుమన్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఆనంద్ అనే వ్యక్తి బాల్క సుమన్‌పై నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. 'సింగరేణిని తగలపెట్టండి. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. ఆఫీస్‌లను తగలబెడదాం. నెల రోజులు జైలుకు పోయి వస్తాము' అని బాల్క సుమన్ కామెంట్లు చేసినట్లు ఆనంద్ తెలిపాడు.

బహిరంగ ప్రకటన
**HBL ఇంజినీరింగ్ లి.**
రిజిస్టర్డ్ ఆఫీస్: 8-2-601, రోడ్ నం.1, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ

HBL ఇంజినీరింగ్ లిమిటెడ్ వారి దిగువ పేర్కొన్న ఈక్విటీ షేర్లకు సంబంధించిన షేర్ సర్టిఫికెట్లు పోయినవి లేదా కనిపించడం లేదని, సదరు షేర్ హోల్డర్లు డూప్లికేట్ షేర్ సర్టిఫికెట్లను జారీ చేయాల్సిందిగా కంపెనీకి దరఖాస్తు చేసుకున్నట్లు ఈ నోటీసు ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

| షేర్‌హోల్డర్ పేరు | ఫోలియో నం.(లు) | సర్టిఫికేట్ నం.(లు) | డిస్టింక్టివ్ నం.(లు) | షేర్ల సంఖ్య |
|---|---|---|---|---|
| ప్రమీల లుహాదియా | HBL026904 | 100650 | 846481- 847480 | 1000 |

సదరు షేర్ సర్టిఫికేట్(ల)కు సంబంధించి క్లెయిమ్ ఉన్న ఏ వ్యక్తి అయినా, ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 15 రోజులలోపు, అటువంటి క్లెయిమ్‌ను కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీస్‌లో గానీ లేదా దాని రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (RTA) [RTA పేరు] వద్ద గానీ దాఖలు చేయాలి.
నిర్దిష్ట వ్యవధిలోగా ఎటువంటి క్లెయిమ్‌లు అందకపోతే, కంపెనీ దరఖాస్తుదారునికి డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్(ల)ను జారీ చేయడానికి చర్యలు తీసుకుంటుంది. ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్(ల)తో ఏ విధంగానూ వ్యవహరించవద్దని ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 31.05.2026
HBL ఇంజినీరింగ్ లి. తరపున
(అధీకృత సంతకందారు/కంపెనీ సెక్రెటరీ)

**ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
Altum Credo Home Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: అంతస్తు నెం. 7, కల్పతరు ఇన్నినియా, ప్లాట్ నెం. 22, సబ్ ప్లాట్ నెం. 3, సిటిఎస్ నెం. 15/1, గ్రామం భముర్దా, వాక్డేవాడి, శివాజీ నగర్, పూణే సిటీ, మహారాష్ట్ర 411005

**స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1)లోని నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకంగా దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమగా **ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**, ఇకపై ACHFL గా పిలువబడుతూ, తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ACHFL యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న ఆస్తిని, **02/07/2026 (గురువారము) ఉదయం 11:30 నుండి సాయంత్రం 4:30 గంటల** మధ్య **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే", "ఎక్కడ ఏది ఉంటే అదే", మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడుతుందని, దీని ద్వారా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు(లు) నుండి ACHFLకు చెల్లించాల్సిన భవిష్యత్తు వడ్డీ మరియు ఖర్చులతో క్రింద పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా ఈ నోటీసు జారీ చేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల పేరు/రుణ ఖాతా నెం. | స్వాధీనత తేది | వసూలు చేయవలసిన బకాయిలు (సెక్యూర్డ్ డెట్) | రిజర్వు ధర / బయానా | టెండరు(లు) తెరచు తేది(లు) & సమయం |
|---|---|---|---|---|---|
| 1 | కొమ్మరాజుల ఆనంద్ (రుణగ్రహీత)<br>కొమ్మరాజుల రమణ<br>(సహ-రుణగ్రహీత 1),<br>(సహ-రుణగ్రహీత 2)<br>రుణ ఖాతా నెం.<br>1692020100003 | 08-మే-2026 | రూ. 618292/-<br>ఎన్‌పిఎ తేది: 08-జనవరి-2026 | రూ. 2960267/-<br>రూ. 296027/- | 02-జులై-2026న (శనివారం) ఉ. 11.30 గం॥ల నుండి సా. 04.30 గం॥ల వరకు |
| సెక్యూర్డ్ ఆస్తి వివరణ: | మహబూబ్‌నగర్ జిల్లా-506105, కురవి మం॥, మొదుగులగూడెం గ్రా॥ వద్ద రెవెన్యూ సర్వే నెం. 168/ఎ/1లో 484-00 చ॥గ॥లు = 404-68 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆర్ & బి రోడ్డు, పడమర: దాత యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: దాత యొక్క ఖాళీ స్థలం. | | | | |
| 2 | దండుగుల్ల బిక్షపతి (రుణగ్రహీత)<br>దండుగుల్ల అనసూయ<br>(సహ-రుణగ్రహీత 1),<br>(సహ-రుణగ్రహీత 2)<br>రుణ ఖాతా నెం.<br>S175202000014 | 08-మే-2026 | రూ. 975121/-<br>ఎన్‌పిఎ తేది: 29-జనవరి-2026 | రూ. 2388048/-<br>రూ. 238805/- | 02-జులై-2026న (శనివారం) ఉ. 11.30 గం॥ల నుండి సా. 04.30 గం॥ల వరకు |
| సెక్యూర్డ్ ఆస్తి వివరణ: | సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా దుబ్బాక పరిధిలోని దుబ్బాక మం॥, దుబ్బాక మున్సిపాలిటీ, పాత జి.పి చిల్లాపూర్ వద్ద 332.75 చ॥గ॥ల విస్తీర్ణములో 798.41 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నెం. 5-2-104/1/ఎ/1 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బావి, పడమర: రోడ్డు మరియు మోహినికుంట బాలయ్య యొక్క ఇల్లు, దక్షిణం: ఎర్రగొల్ల ఐలయ్య యొక్క ఇల్లు, ఉత్తరం: దండ్ల ఎల్లవ్వ యొక్క ఖాళీ స్థలం. | | | | |

నియమ నిబంధనలు: పైన తెలిపిన వివరము యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కోసం దయచేసి మా వెబ్‌సైట్ https://altumcredo.co.in/pdf-viewer.php?file=TERMS%20AND%20CONDITIONS%20FOR%20AUCTION.pdf వద్ద లభ్యమగును మరియు ఈ వేలం ప్రచురణలో ఇది కూడా ఒక భాగంగా పరిగణించవలెను.

తేది: 30-05-2026
ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి
ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

FEDBANK FINANCIAL SERVICES LIMITED
**ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం. 1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం. 71ఏ, పొవై, పాస్పోలి, ముంబాయి-400087

**స్వాధీనం నోటీసు**

అయితే, కింద సంతకందారు ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్షన్ 13(12) రూల్ 3తో చదవబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం **రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్: (1) జ్ఞానేంద్ర కుమార్ (రుణగ్రహీత); (2) కోమల్ కోమల్ (సహ - రుణగ్రహీత)** వారి నుండి లోన్ అకౌంట్ నం. **FEDHYC0HL0544322** కి సంబంధించి మొత్తం **రూ.2593114/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల తొంభై మూడు వేల ఒక వంద పద్నాలుగు మాత్రమే) 9/3/2026 నాటికి** కాంట్రాక్టు రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ, అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలను పేర్కొన్న డిమాండ్ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాల్సిందిగా **09/03/2026న** డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.
పైన పేర్కొన్న రుణగ్రహీత, తనఖాదారు మరియు సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు పైన పేర్కొన్న మొత్తాన్ని నిర్దిష్ట వ్యవధిలోగా తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) 8వ నిబంధనతో చదివిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద తనకు అందించబడిన అధికారాలను ఉపయోగించి ఇక్కడ వివరించిన ఆస్తిని **మే 29, 2026న స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత, తనఖాదారు మరియు సహ-రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.
పైన పేర్కొన్న రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు మరియు సాధారణ ప్రజలు ఈ క్రింది ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఈ క్రింది ఆస్తికి సంబంధించిన ఏవైనా లావాదేవీలు ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ మొత్తం **రూ.2593114/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల తొంభై మూడు వేల ఒక వంద పద్నాలుగు మాత్రమే) 9/3/2026 నాటికి** లోన్ అకౌంట్ నం. **FEDHYC0HL0544322** కి సంబంధించి కాంట్రాక్చువల్ రేట్‌పై తదుపరి వడ్డీతో పాటు అన్ని ఖర్చుల ఛార్జీలు మరియు యాదృచ్ఛిక ఖర్చులు మొదలైన వాటికి లోబడి ఉంటాయి.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)కి రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడమైనది.
**షెడ్యూల్ I: తాకట్టు ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఫారూఖ్‌నగర్ సబ్-రిజిస్ట్రార్ మరియు రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ వారి అధికార పరిధి, షాద్‌నగర్ మున్సిపాలిటీ, ఫారూఖ్‌నగర్ మండలం, ఫారూఖ్‌నగర్ (షాద్‌నగర్) గ్రామ శివారు, భాగ్యనగర్ కాలనీలో సర్వే నం. 180/A లో గల, ఓపెన్ ప్లాట్ నం.లు 42 (244.00 చదరపు గజాలు) మరియు 43 (244.00 చదరపు గజాలు), మొత్తం విస్తీర్ణం 488.00 చదరపు గజాలు లేదా దానికి సమానమైన 408.01 చదరపు మీటర్లు తాకట్టు ఉంచబడిన ఆస్తికి సంబంధించిన యావత్తు మరియు దీని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: -

| **ప్లాట్ నం. 42 సరిహద్దులు** | **ప్లాట్ నం. 42 సరిహద్దులు** |
|---|---|
| ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు | ప్లాట్ నం. 42 |
| దక్షిణం: ప్లాట్ నం. 43 | ప్లాట్ నం. 44 |
| తూర్పు: ప్లాట్ నం. 46 | ప్లాట్ నం. 47 |
| పడమర: 40',0" వెడల్పు రోడ్డు | 40',0" వెడల్పు రోడ్డు |

**ఆస్తి వివరాలు (ప్లాట్ నెంబర్ G-2):** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఫారూఖ్‌నగర్ సబ్-రిజిస్ట్రార్ మరియు రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధి, ఫారూఖ్‌నగర్ మండలం, షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫారూఖ్‌నగర్ (షాద్‌నగర్) గ్రామ శివారు, భాగ్యనగర్ కాలనీలోని సర్వే నెంబర్ 180/A లో "కీర్తి ప్లాజా" లో గల ప్లాట్ నెంబర్లు 42 & 43 లోని ఇంటి నంబర్ 13-134/5 పై నిర్మించిన ఆర్‌సిసి కట్టడంలో, గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న ప్లాట్ నెంబర్ G-2 కి సంబంధించిన 24.4 చదరపు గజాల అవిభక్త భూమి వాటా మరియు 1050.00 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా గల ఆర్‌సిసి నివాస గృహం యొక్క యావత్తు. హద్దులు : తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: లిఫ్ట్ మరియు పార్కింగ్ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం.

ప్రదేశం: షాద్‌నగర్
తేది: 29-05-2026
సం/- అధీకృత అధికారి
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లి.

पंजाब नैशनल बैंक punjab national bank
**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
ఎఆర్ఎంబి సికింద్రాబాద్
103, 8-2-248-ఎ, మహర్షి హౌస్, రోడ్డు నెం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, టెలిఫోన్:-040-23147060, ఇ-మెయిల్: cs8313@pnb.bank.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనల క్రింద చదవబడే విధంగా స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్/బ్యాంక్ వారి అధీకృత అధికారిచే నిర్మాణాత్మకముగా/భౌతికముగా/లాంఛనప్రాయముగా స్వాధీనం చేసుకొని సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన పట్టికలో తెలిపిన విధంగా తేదిన **"ఎక్కడ ఎలా ఉందో అది అలా" "ఏది ఎలా ఉంటే అది అలా" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** పద్ధతిపై విక్రయించబడును. సంబంధిత ఆస్తులపై దిగువ పట్టికలో తెలిపిన విధంగా రిజర్వు ధర మరియు బయానా నిర్ణయించబడినది.

**సెక్యూర్డ్ ఆస్తుల యొక్క షెడ్యూల్**

| క్ర. సం. | బ్రాంచ్ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/హామీదారుల పేరు & చిరునామా & ఖాతా | తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ | ఎ) సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేది<br>బి) 30-04-2026 నాటికి రావలసిన బకాయి మొత్తం<br>సి) సెక్షన్ 13(4) క్రింద స్వాధీనతా తేది<br>డి) స్వాధీనతా స్వభావం | ఎ) రిజర్వు ధర<br>బి) బయానా<br>సి) బిడ్డు పెంపుదల మొత్తం | ఇ-వేలం తేది / సమయం | సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంత వరకు తాకట్టు రుణభారాల వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1. | సిద్దిపేట (181410)<br>శ్రీ కోనేటి తిరుపతి<br>ఇంటి నెం. 18-9-67/5, ప్లాట్ నెం. 49, కుబేర అపార్ట్‌మెంట్స్ దగ్గర, శాంతి నగర్, సిద్దిపేట, తెలంగాణ-502103. | ఎస్ఆర్ఓ సిద్దిపేట వద్ద నమోదైన సేల్ డీడ్ నెం. 6375 ఆఫ్ 2022 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం. 7822 ఆఫ్ 2022 ప్రకారం శ్రీ కొనేటి తిరుపతి పేరున ఉండి, తెలంగాణ, సిద్దిపేట, శాంతినగర్, కుబేర అపార్ట్‌మెంట్స్ వద్ద సర్వే నెం. 1903 లో 86.66 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 49లోని నివాస గృహము ఇంటి నెం. 18-09-67/5 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: హరిదాస్ & ఇతరుల యొక్క ఇల్లు, పడమర: సద్ది శ్రీను యొక్క ఇల్లు, ఉత్తరం: 24 అడుగుల రోడ్డు, దక్షిణం: ఇతరుల యొక్క ఖాళీ స్థలం.<br>**ఆస్తి ఐడి: PUNB181410KT.** | ఎ) 30-08-2024<br>బి) రూ. 39,98,853.09 పైసలు + తదుపరి వడ్డీ, ఛార్జీలు.<br>సి) 06-11-2024<br>డి) భౌతికముగా | ఎ) రూ. 44,32,320/-<br>బి) రూ. 4,43,232/-<br>సి) రూ. 50,000/-*<br>బిడ్డింగ్ ఒక అత్యధిక ధర నుండి ప్రారంభమగును | 16-06-2026న 11.00 గం॥ల నుండి 16:00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను. |
| 2. | ఖమ్మం (135910)<br>మెస్సర్స్ గోపి ఇండస్ట్రీ, ప్రొప్రైటర్ శ్రీ గడ్డికొప్పుల గోపీ కృష్ణ,<br>ఇంటి నెం. 3-95, పిట్టలవారిగూడెం ((గ్రామము), గూడూరుపాడు (పోస్ట్), ఖమ్మం రూరల్, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507003. | ఎస్ఆర్ఓ ఖమ్మం రూరల్ వద్ద నమోదైన సేల్ డీడ్ నెం. 9967 ఆఫ్ 2019 ప్రకారం శ్రీ గడ్డికొప్పుల గోపీ కృష్ణ పేరున ఉండి, తెలంగాణ, ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్, ఎం వెంకటాయపాలెం జిపి మరియు రెవెన్యూ గ్రామము వద్ద సర్వే నెం. 116/ఎఎ2లో ఉన్న 1331 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన 0.11 గుంటల పారిశ్రామిక ప్లాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నూకారపు రమేష్ యొక్క భూమి, పడమర: ఎం. వెంకటయ్య యొక్క భూమి, ఉత్తరం: పుచ్చకాయల ప్రభాకర్ యొక్క భూమి, దక్షిణం: దారి.<br>**ఆస్తి ఐడి: PUNB135910GI.** | ఎ) 03-05-2024<br>బి) రూ. 30,18,262.04 పైసలు + తదుపరి వడ్డీ, ఛార్జీలు.<br>సి) 20-07-2024<br>డి) లాంఛనముగా | ఎ) రూ. 87,12,000/-<br>బి) రూ. 8,71,200/-<br>సి) రూ. 50,000/-*<br>బిడ్డింగ్ ఒక అత్యధిక ధర నుండి ప్రారంభమగును | 16-06-2026న 11.00 గం॥ల నుండి 16:00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను. |
| 3 | సంగారెడ్డి (658700)<br>శ్రీ గౌడిచర్ల ప్రసాద్<br>ఇంటి నెం. 6-3-11/1/డి, సర్వే నెం. 491/1/3, ప్లాట్ నెం. 2, వార్డు నెం. 6, బ్లాక్ నెం. 3, రాఘవేంద్ర నగర్ కాలనీ, సదాశివపేట మున్సిపల్ పరిధిలో, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 502291. | ఎస్ఆర్ఓ సదాశివపేట వద్ద నమోదైన సేల్ డీడ్ నెం. 4045 ఆఫ్ 2017 ప్రకారం శ్రీ గౌడిచర్ల ప్రసాద్ పేరున ఉండి, తెలంగాణ, సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మున్సిపల్ పరిధి క్రింద, రాఘవేంద్ర నగర్ కాలనీ, బ్లాక్ నెం. 3, వార్డు నెం. 6, సదాశివపేట వద్ద ప్లాట్ నెం. 2, సర్వే నెం. 491/1/3లోని నివాస ఆర్‌సిసి గృహము మున్సిపల్ నెం. 6-3-11/1/డి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 15' వెడల్పు రోడ్డు, పడమర: ప్రభుత్వ కాలువ, ఉత్తరం: 10' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఖాళీ ప్లాటు నెం. 3.<br>**ఆస్తి ఐడి: PUNB65870003.** | ఎ) 16-01-2019<br>బి) రూ. 66,39,804.61 పైసలు + తదుపరి వడ్డీ, ఛార్జీలు.<br>సి) 20-04-2019<br>డి) లాంఛనముగా | ఎ) రూ. 27,63,900/-<br>బి) రూ. 2,76,390/-<br>సి) రూ. 50,000/-*<br>బిడ్డింగ్ ఒక అత్యధిక ధర నుండి ప్రారంభమగును | 16-06-2026న 11.00 గం॥ల నుండి 16:00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను. |
| 4 | సికింద్రాబాద్ (018110)<br>మెస్సర్స్ భూమా ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ ప్రైవేట్ లిమిటెడ్, 5వ అంతస్తు, విక్టరీ విజన్, హిమాయత్ నగర్, హైదరాబాద్-500029.<br>1. మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ షేక్ అమీర్ బాషా<br>నివాసం: ప్లాట్ నెం. 196, 4వ అంతస్తు, సారధినిలయం, కాకతీయ హిల్స్, మాదాపూర్, హైదరాబాద్-500081.<br>2. డైరెక్టర్: శ్రీమతి షెహనాజ్ బేగం,<br>నివాసం: ప్లాట్ నెం. 196, 4వ అంతస్తు, సారధినిలయం, కాకతీయ హిల్స్, మాదాపూర్, హైదరాబాద్-500081. | **ఈ ఆస్తికి ఒకే ప్రవేశ మార్గం ఉన్నందున, లాట్ 1 మరియు లాట్ 2లను ఒకే వ్యక్తి మాత్రమే కొనుగోలు చేయవలసి ఉంటుంది.**<br>**లాట్ 1:** హైదరాబాద్-500029, హిమాయత్‌నగర్ వద్ద గల మొత్తం ఏరియా 705 చ॥గ॥లలో 45 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 5వ అంతస్తులోని మొత్తం విస్తీర్ణం 3569 చ॥అ॥లలో, 1784.54 చ॥అ॥ల విస్తీర్ణము గల విక్టరీ విజన్‌గా పిలువబడే 5వ అంతస్తులోని ఆవరణముల నెం. 3-6-154 భాగము/పోర్షన్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: హిమాయత్‌నగర్ మెయిన్ రోడ్డు, దక్షిణం: 3-6-157, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: 5వ అంతస్తులోని భాగం.<br>**లాట్ 2:** ఎస్ఆర్ఓ హైదరాబాద్ వద్ద నమోదైన సేల్ డీడ్ నెం. 1597 ఆఫ్ 2023 మరియు 3021 ఆఫ్ 2003 ప్రకారం లాట్ 1 మరియు లాట్ 2 ఆస్తులు ఎస్‌కె అమీర్ బాషా పేరున ఉండి, హైదరాబాద్-500029, హిమాయత్‌నగర్ వద్ద గల మొత్తం ఏరియా 705 చ॥గ॥లలో 45 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 5వ అంతస్తులోని మొత్తం విస్తీర్ణం 3569.00 చ॥అ॥లలో, 1784.54 చ॥అ॥ల విస్తీర్ణము గల విక్టరీ విజన్‌గా పిలువబడే 5వ అంతస్తులోని ఆవరణముల నెం. 3-6-154 భాగము/పోర్షన్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: హిమాయత్‌నగర్ మెయిన్ రోడ్డు, దక్షిణం: 3-6-157, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: పొరుగువారి ఆస్తి.<br>**ఆస్తి ఐడి: PUNBGX158982637.** | ఎ) 01-10-2018<br>బి) రూ. 2,89,65,073.60 పైసలు + తదుపరి వడ్డీ, ఛార్జీలు.<br>సి) 10-12-2018<br>డి) భౌతికముగా | ఎ) రూ. 1,77,02,400/-<br>బి) రూ. 17,70,240/-<br>సి) రూ. 1,00,000/-*<br>బిడ్డింగ్ ఒక అత్యధిక ధర నుండి ప్రారంభమగును | 16-06-2026న 11.00 గం॥ల నుండి 16:00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను. |
| 5. | నిజామాబాద్ (272200)<br>శ్రీ పడిగెల సతీశ్వర్ రెడ్డి<br>ఇంటి నెం. 3-74, దూసగావ్, డిచ్‌పల్లి మండలం, నిజామాబాద్- 503175. | ఎస్ఆర్ఓ నిజామాబాద్ రూరల్ వద్ద నమోదైన సేల్ డీడ్ నెం. 6113 ఆఫ్ 2023 ప్రకారం శ్రీ పడిగెల సతీశ్వర్ రెడ్డి పేరున ఉండి, జిల్లా నిజామాబాద్ రూరల్, డిచ్‌పల్లి మం॥, దూసగావ్ గ్రా॥ వద్ద 158.66 చ॥గ॥లు లేదా 132.65 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగి ఇంటి నెం. 3-74 (అసెస్‌మెంట్ నెం. 1183) వద్ద ఉన్న ఖాళీ స్థలంతో కూడిన నివాస గృహము భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: దాత యొక్క అదే జిపి నంబరులోని భాగము, దక్షిణం: దాత యొక్క అదే జిపి నంబరులోని భాగము, తూర్పు: 15' వెడల్పు రోడ్డు, పడమర: జిపి రోడ్డు.<br>**ఆస్తి ఐడి: PUNBVNC60509025.** | ఎ) 11-07-2025<br>బి) రూ. 24,75,401.20 పైసలు + తదుపరి వడ్డీ, ఛార్జీలు.<br>సి) 20-09-2025<br>డి) లాంఛనముగా | ఎ) రూ. 21,60,000/-<br>బి) రూ. 2,16,000/-<br>సి) రూ. 25,000/-*<br>బిడ్డింగ్ ఒక అత్యధిక ధర నుండి ప్రారంభమగును | 16-06-2026న 11.00 గం॥ల నుండి 16:00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను. |
| 6 | ఖమ్మం (211220)<br>రుణగ్రహీత: శ్రీ బయనేని శ్రీధర్<br>చిరునామా: 15-8-304/1, రోటరీ నగర్, రోడ్ నెం. 4, అర్బన్ పోలీస్ స్టేషన్ దగ్గర, ఖానాపురం హవేలీ (రూరల్), ఖమ్మం-507002.<br>మొబ్-7386336699.<br>శ్రీమతి బి. ఉదయని<br>15-8-304/1, రోటరీ నగర్, రోడ్ నెం. 4, అర్బన్ పోలీస్ స్టేషన్ దగ్గర, ఖానాపురం హవేలి (రూరల్), ఖమ్మం- 507002. | ఎస్ఆర్ఓ ఖమ్మం రూరల్ వద్ద నమోదైన సేల్ డీడ్ నెం. 2557 ఆఫ్ 2018 ప్రకారం శ్రీ బయనేని శ్రీధర్ పేరున ఉండి, సబ్ జిల్లా రూరల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా ఖమ్మం అధికార పరిధి క్రింద, ఖమ్మం జిల్లా & రూరల్ మం॥, పెద్దతాండ గ్రామ పంచాయతీ, ఏదులాపురం గ్రా॥ రెవెన్యూ పరిధిలోని, సాయి ప్రభాత్ నగర్ వద్ద మొత్తం విస్తీర్ణము 800 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 668.88 చ॥మీ॥లు, (ఒకదానికికొకటి ఆనుకొని, ఒకే కాంపాక్ట్ బ్లాక్‌గా ఏర్పడుతూ, ఒక్కొక్కటి 50' * 72' కొలతతో) మరియు 400 చ॥గ॥ల విస్తీర్ణము కలిగి ప్లాట్ నెంలు. 27 & 32లలోని "లోటస్ టవర్స్" గా పేరు మార్చబడిన ఆ భవన ప్రాంగణంలోని స్టిల్ట్ ఫ్లోర్‌లో కేటాయించబడిన ఒక కారు పార్కింగ్ స్థలంతో పాటు 24.56 చ॥గ॥ల స్థలంలో దానికి దామాషా అవిభాజ్యవాటాతో పాటు 970 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియా కలుపుకొని) కలిగిన మొదటి అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 203 యావదాస్తి. భూమి సరిహద్దులు: ఉత్తరం: 33' అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెంలు. 26 & 33, తూర్పు: 30' అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 30' అడుగుల వెడల్పు రోడ్డు, ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం.<br>**ఆస్తి ఐడి: PUNB21122025.** | ఎ) 04-07-2019<br>బి) రూ. 37,54,782.92 పైసలు + తదుపరి వడ్డీ, ఛార్జీలు.<br>సి) 08-11-2019<br>డి) లాంఛనముగా | ఎ) రూ. 18,52,200/-<br>బి) రూ. 1,85,220/-<br>సి) రూ. 25,000/-*<br>బిడ్డింగ్ ఒక అత్యధిక ధర నుండి ప్రారంభమగును | 16-06-2026న 11.00 గం॥ల నుండి 16:00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను. |

**నియమనిబంధనలు:** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిర్దేశించిన నియమ నిబంధనలకు & తదుపరి నిబంధనలకు లోబడి అమ్మకం ఉండును. (1) సదరు ఆస్తులను **"ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలానే" మరియు "ఏది ఎలా ఉందో అది అలా" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన విక్రయించబడును. (2) పైన తెలిపిన షెడ్యూల్‌లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పిదము, అసంబద్ధత లేదా వైఫల్యములకు జవాబుదారి కాదు. (3) అమ్మకం ఇ-వేలం ప్లాట్‌ఫారం వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా పైన తెలిపిన తేదీలలో దిగువ సంతకముదారుచే నిర్వహించబడును. 4) అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు https://baanknet.com & www.pnbindia.in ను రెఫర్ చేయగలరు.

తేది: 30-05-2026, ప్రదేశము: హైదరాబాద్
SARFAESI యాక్ట్, 2002 లోని రూల్ 8(6) క్రింద చట్టబద్ధ అమ్మకపు ప్రకటన
అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

# జిందాల్ తరహాలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు

**సాంకేతికతతో సాధ్యాసాధ్యాలను పరిశీలించండి**

**గోదావరి కాలుష్యాన్ని తొలగించేందుకు యత్నం**

**పల్నాడులో పర్యటించి జిందాల్ ప్లాంట్‌ను పరిశీలించిన పవన్**

పల్నాడు,మే30: జిందాల్ పరిశ్రమ తరహాలోనే గోదావరి నదీ కాలుష్యాన్ని అరికట్టేందుకు సాంకేతికతను ఎలా అనుసంధానం చేయవచ్చో పరిశీలించాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో చెత్తను వేరు చేసి, దాన్ని విద్యుత్ తయారీకి ఉపయోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్రంలో రోజూ ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా మరిన్ని 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పల్నాడు జిల్లా కొండవీడు పరిధిలోని జిందాల్ 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో చెత్తను సేకరించడం దగ్గర నుంచి బాయిలర్‌లో అది బూడిదగా మారే వరకూ.. ప్రక్రియను ఆసక్తిగా పరిశీలించారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ విధానంపై ప్లాంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు, ఎ÷-లాంట్ నిర్వాహకులకు ఉప ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా పేరొందిన 'ఇండోర్ మోడల్' తరహాలో చెత్తను పద్ధతిగా, పారదర్శకంగా వేరు చేసేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు.. ప్లాంట్ అధికారులు ఉప ముఖ్యమంత్రికి అంతర్జాతీయ, జాతీయ స్థాయి గణాంకాలను వివరించారు. సింగపూర్‌లో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 2.8 శాతం కేవలం ఇలాంటి చెత్త ప్లాంట్ల నుంచే లభిస్తోందని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ గ్రిడ్‌తో ఈ వ్యర్థ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల అనుసంధానం చాలా అద్భుతంగా ఉందని అధికారులు ప్రశంసించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా వృథా శాతం అత్యంత తక్కువగా ఉండటం విశేషమని డిప్యూటీ సీఎంకు ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అరుదైన ఘనత

**దేశంలోనే తొలిసారిగా పిఎం-సేతు పథకం అమలు**

అమరావతి,మే30: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అరుదైన ఘనత లభించింది. దేశంలోనే తొలిసారిగా పిఎం-సేతు పథకం అమలు చేయనున్న రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ మేరకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ స్టీరింగ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్‌కు సంబంధించిన 'స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్'కు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో విశాఖ ఐటీఐల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. ప్రముఖ ఉక్కు దిగ్గజం ఆర్సెలార్ మిట్టల్ భాగస్వామ్యంతో ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. జాతీయ స్థాయిలో రూ.60,000 కోట్ల బ్జడెట్‌తో చేపడుతున్న ఈ కార్యక్రమంలో మొదటి దశలోనే ఆంధ్రప్రదేశ్ ముందంజ వేసింది. విశాఖ ఐటీఐల అభివృద్ధికి అకడమిక్ భాగస్వామిగా ఔెంఓ÷ఇఅఊ సంస్థ కూడా రంగంలోకి దిగింది. ఈ ప్రాజెక్టులో 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌ను అమలు చేయనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఐటీఐ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు నేరుగా పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే పిఎం సేతు లక్ష్యంగా కేంద్రం పేర్కొంది. 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో భాగంగా ప్రభుత్వ ఐటీఐలను బలోపేతం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏపీ బాటలోనే నడవడానికి మరో 12 రాష్ట్రాలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. పరిశ్రమల భాగస్వామ్యానికి వేగంగా టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని కేంద్ర వర్గాలు వెల్లడించాయి.

## ఖరీఫ్‌కు 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలు సిద్ధం

**90 శాతం రాయితీపై రైతులకు అందజేత**

**మంత్రి గుమ్మడి సంధ్యారాణి వెల్లడి**

విజయనగరం,మే30: జిల్లాలో ఖరీఫ్ సాగుకు అవసరమైన 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలను సిద్ధం చేసినట్లు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఇందులో 8,883 క్వింటాళ్ల వరి విత్తనాలను గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 50 శాతం రాయితీతో పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 802 టార్పాలిన్లు, 14 ఆయిల్ ఇంజన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి సాలూరు మెంటాడ వీధిలోని 1, 2 వార్డుల్లో కాలువలు, వీధుల పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వీధుల్లో అరుగులపై కూర్చొని మహిళలతో కలిసి కాఫీ తాగారు. ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా మంత్రి స్కూటర్‌పై కార్యక్రమ స్థలానికి చేరుకోవడం ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఖరీఫ్-2026 సీజన్‌కు రైతులకు భారీ ఎత్తున రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సాలూరు నియోజకవర్గ రైతులకు 8,100 ఖఓఆ÷ూ కిట్లను కూడా పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు భూమిలో తేమ నిల్వ ఉండి, రైతుల ఆదాయం పెరగడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

## హైబ్రిడ్ విధానంలో మహానాడు విజయవంతం


కృషి చేసిన నేతలను అభినందించిన చంద్రబాబు

అమరావతి,మే30: తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే.. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డపై, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. మహానాడులో ఆమోదించిన 33శాతం మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని అన్నారు.

## ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం

ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

విజయనగరం,మే30: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో, రణస్థలంలో




ఎప్పటికప్పుడు ప్రజాదర్బాలు నిర్వహిస్తున్నామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చెప్పారు. శనివారం విజయనగరం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించారు. మిగతా వాటికి పరిష్కారం చూపాలని, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు సూచించారు. అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి సేవలందించాలని, ప్రజలందరూ సంతోషంగా ఆనందంగా ఉండాలని కూటమి పెరుగుతూ లక్ష్యమని చెప్పారు.

## టిడిపి మహిళా రిజర్వేషన్లపై చర్చ

### అన్ని పార్టీలు అనుసరించక తప్పనిస్థితి

### ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

అమరావతి,మే30: డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు




నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ని టీడీపీ ప్రకటించడం దేశ రాజకీయాల్లో ఇప్పుడు చర్చనీయాంశంగా మారిందన్నారు. మహిళా రిజర్వేషన్లను అన్ని పార్టీలు స్వాగతించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆయన పేర్కొన్నారు. మొదటి నుంచీ మహిళలకు టీడీపీ అండగా ఉందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్ విషయంలో 2011 జనాభా లెక్కలైనా, తాజా లెక్కలైనా మనకు నష్టం కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అందుకే ఉన్న స్థానాలను 50 శాతం పెంచితే అందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. పెంచిన స్థానాలను మహిళలకు కేటాయించవచ్చని అభిప్రాయపడ్డారు. దీంతో గతంలో ఈ బిల్లును వ్యతిరేకించిన వారి ఆలోచన కూడా మారవచ్చని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుల విషయంలో కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. రెండు బిల్లులను తీసుకురావడానికి కేంద్రం సిద్ధమవుతోందని, ఆ రెండింటినీ విడదీసి చూడాల్సిన అవసరం ఏముందని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. రెండు బిల్లులు కలిపి వస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్, పునర్విభజన బిల్లులు తప్పనిసరిగా తీసుకురావాలని, ఇవి దేశ రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొస్తాయని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

## పారదర్శకంగా డీఎస్సీ నియామక ప్రక్రియ

**డీఎస్సీ నిర్వహణపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం**

**విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టీకరణ**

అమరావతి,మే30: డీఎస్సీ నిర్వహణపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించినట్లు తెలిపారు. డీఎస్సీలో మెరిట్ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేశామని ఆయన పేర్కొన్నారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ నియామక ప్రక్రియకు రాష్ట్రవ్యాప్తంగా 3.36 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని శశిధర్ తెలిపారు. డీఎస్సీ నియామక ప్రక్రియపై 226 కేసులు దాఖలైనప్పటికీ, కేవలం 148 రోజుల్లోనే నియామకాలను పూర్తి చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. 154 టీసీఎస్ అయాన్ (÷ఎఅ÷ూ తిక్షఔ) కేంద్రాల్లో విజయవంతంగా పరీక్షలను నిర్వహించినట్లు కోన శశిధర్ తెలిపారు. డీఎస్సీ ప్రశ్నాపత్రాన్ని ఎవరూ మానిప్యులేట్ చేయలేరని స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి పరీక్ష నిర్వహణ వరకు పూర్తి స్థాయిలో భద్రతా ప్రమాణాలను పాటించినట్లు వివరించారు. ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలను యాక్సెస్ చేసే అవకాశం కేవలం ఇద్దరు సీనియర్ అధికారులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. క్వశ్చన్ బ్యాంక్ పాస్‌వర్డ్‌లు ప్రతిరోజూ మారుతూ ఉండటంతో భద్రత మరింత కఠినంగా ఉంటుందని చెప్పారు. ఆ ఇద్దరు అధికారులు మాత్రమే టీసీఎస్ సిస్టంలో ప్రశ్నలను అప్‌లోడ్ చేస్తారని, పరీక్ష రోజు ప్రశ్నాపత్రం జంబుల్డ్ రూపంలో అభ్యర్థులకు అందుతుందని పేర్కొన్నారు. ప్రశ్నలు ఎన్‌క్రిప్ట్ చేయబడిన విధంగా ఉంటాయని, వాటిని డీకోడ్ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా అనేక ప్రతిష్టాత్మక పరీక్షలు ఇదే విధానంలో నిర్వహిస్తున్నట్లు కోన శశిధర్ తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానంలో మాన్యువల్ జోక్యం చాలా తక్కువగా ఉంటుందని చెప్పారు. ఏపీ హైకోర్టు సహా అనేక సంస్థల పరీక్షలు కూడా ఇదే విధానంలో నిర్వహిస్తారని వివరించారు. ÷ఎఅ÷ూ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, కఠినమైన భద్రతా ప్రోటోకాల్ అమల్లో ఉన్నాయని, ఎక్కడా విధాన ఉల్లంఘనలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఫలితాల ప్రకటన ప్రక్రియలోనూ పారదర్శకత పాటించినట్లు తెలిపారు. డ్రాఫ్ట్ కీ విడుదల చేసిన తర్వాత అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, ÷నైల్ కీని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అన్ని జిల్లాల స్కోర్లను 11వ తేదీన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ వెల్లడించారు.

## విశాఖ నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి

### అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద ప్రతిపాదనలు

### వైసిపి హయాంలో మందగించిన అభివృద్ధి: విశాఖ ఎంపీ శ్రీభరత్ వెల్లడి

విశాఖపట్నం,మే30: విశాఖ నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం మరోసారి అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద ప్రతిపాదనలు సమర్పిస్తున్నామని విశాఖ ఎంపీ శ్రీభరత్ చెప్పారు. అలాగే విశాఖ బీచ్‌లలో లభించే ఖనిజ సంపదను త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించేందుకు దిశ సమావేశం ఒక మంచి వేదికగా నిలుస్తోందని శ్రీభరత్ అన్నారు. దిశ సమావేశంలో 33 విభాగాలకు చెందిన అధికారులతో పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్న విశాఖపట్నాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద విశాఖకు రూ.1,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరైనట్లు వెల్లడించారు. మధురవాడ జోన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, నగర నీటి పంపిణీ వ్యవస్థ బలోపేతం వంటి కీలక ప్రాజెక్టులు చేపడుతున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టుల పురోగతిపై దిశ సమావేశంలో సమీక్షించినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో అభివృద్ధి పనులు మందగించాయని, అనేక కీలక ప్రాజెక్టులు పక్కనపెట్టబడటంతో వాటి వ్యయం ప్రస్తుతం భారీగా పెరిగిందని శ్రీభరత్ విమర్శించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన ప్రాజెక్టులను ఇప్పుడు కొత్త పథకాల ద్వారా తిరిగి ముందుకు తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు



మాట్లాడుతూ, దిశ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించామని, విశాఖ అంతర్జాతీయ గుర్తింపు పొందే దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశ సమావేశాలు నిర్వహించడం వల్ల అభివృద్ధి కార్యక్రమాల అమలులో మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని గణబాబు తెలిపారు.

## మంత్రాలయం వద్ద విషాద ఘటన

తుంగభద్రలో మునిగి ఐదుగురు గల్లంతు

కర్నూలు,మే30: మంత్రాలయం వద్ద విషాదం చోటుచేసుకుంది. తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లిన ఐదుగురు గల్లంతయ్యారు. హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర (5), సతీష్ (35), మంత్రాలయంకు చెందిన రాఘవేంద్ర (25), ధను (23), ఉరవకొండకు చెందిన సంధ్య (22) నదిలో గల్లంతైన వారిలో ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రాలయంలోని ఓ ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి పూజకు హాజరైన బంధువులు, పూజ అనంతరం సమీపంలోని తుంగభద్ర నదికి వెళ్లి ఈతకు



దిగినట్లు సమాచారం. నీటి లోతు అంచనా వేయకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలుస్తోంది. ఘటనలో ఆదోనికి చెందిన అపర్ణ సురక్షితంగా బయటపడినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని గుర్తించేందుకు పోలీసులు, మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ఒక మృతదేహం లభ్యమైనట్లు సమాచారం. గల్లంతైన మిగతా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## ధవళేశ్వరం ఆయకట్టు రైతులకు శుభవార్త

**నేటినుంచి నీటి విడుదలకు నిర్ణయం**

**నీటిపారుదల సలహామండలి భేటీలో నిర్ణయం**

**మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి**

కాకినాడ,మే30: మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధం అవుతున్నందున నీటిని విడుదల చేస్తామని అన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. ఈ మేరకు నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు



అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు.

## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్

మొదటిపేజీ తరువాయి..

కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్‌పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్‌పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం



పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు పక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు. పరిశీలకులుగా కెసి వేణుగోపాల్,జైరాం రమేశ్ హాజరయ్యారు.

## అవసరమైతే ఆపరేషన్ సిందూర్-2

### పాక్‌ను మరోమారు హెచ్చరించిన ఆర్మీ చీఫ్

పుణె,మే30(సాక్ష్యం): పాకిస్థాన్‌కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది గట్టి హెచ్చరిక చేశారు. అవసరమైతే ఆపరేషన్ సిందూర్ 2.0కు భారత సైనిక బలగాలు సర్వ సన్నద్ధంగా ఉన్నాయని చెప్పారు. భూమి, ఆకాశం, సముద్రంలో అత్యాధునిక రీతుల్లో పోరాటానికి త్రివిధ దళాలు సామర్థ్యం పెంచుకుంటున్నట్టు తెలిపారు. పుణెలో శనివారంనాడు జరిగిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ 150వ పాసింగ్ ఔట్ పరేడ్ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. శాంతి తాత్కాలికమేనని, అవసరమైతే ఆపరేషన్ సింధూర్ సెకెండ్ ఫేజ్‌కు కూడా త్రివిధ దళాలు పట్టుదలగా సర్వసన్నద్ధమవుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో జరుగబోయే యుద్ధాలు కేవలం భూమి, సుముద్రం, ఆకాశానికే పరిమితం కావని ద్వివేది అన్నారు. స్పేస్, సైబర్, కాగ్నిటివ్ డొమెయిన్లలోనూ యుద్ధ ప్రభావం ఉంటుందన్నారు. మోహరింపులు, ప్రొటక్షన్ చర్యలపై మిలటరీ వ్యూహకర్తలు అత్యంత అప్రత్తంగా ఉండాలని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తన సత్తా చాటిందని, సైనకదళాలు కచ్చితత్వంలో దాడి చేయగలవని నిరూపించాయని చెప్పారు. భవిష్యత్ యుద్ధాల విషయంలోనూ ప్రజావిశ్వాసం, జాతీయ సమకృత కీలకాంశాలుగా ఉంటాయన్నారు. త దశాబ్ద కాలంగా బలగాల సామర్థ్యంలో అద్భుతమైన పరివర్తన చోటుచేసుకుంటోందని, ఇందులో యువత భాగస్వామ్యం కీలకంగా ఉందని అన్నారు. ఈ మార్పుల్లో భాగంగా డ్రోన్ బెటాలియన్లు, దివ్యాస్త్ర బ్యాటరీలు, శక్తిమాన్ రెజిమెంట్లు, భైరవ్ బెటాలియన్లు, ఇతర టెక్నాలజీ ఆధారిత సైన్యాన్ని రూపొందిస్తున్నట్టు చెప్పారు. నెట్‌వర్గింగ్, డాటా-సెంట్రిసిటీ కీలకమైన వ్యూహాత్మక వనరులు కాబోతోందని అన్నారు. డ్రోన్ల వినియోగంపై అన్ని అకాడమీల్లో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.

## కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

### వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్

హైదరాబాద్,మే30(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి . కేసీఆర్ అప్పుల పాలు చేశారు అంటున్నాడు. కేసీఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఢిల్లీకి పోదాం.. జీవో నెంబర్ 17 రద్దు అయ్యేవరకు పోరాడుదాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సెక్యూరిటీ లేకుండా రోడ్డు మీదకు రండి.. మీకు పరిస్థితి తెలుస్తుంది. మళ్ళీ 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది' అని కేటీఆర్ అన్నారు.

# నా సవాలుకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి..

కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్ఎస్ తన రాజకీయ లబ్ధి కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. ధ్యాన్యం కొనకపోతే భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలన్నారు. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన దిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎస్ఈలో జవాబపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ సంస్థ. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం అదే ఇప్పుడు పేరు మార్చుకుందన్నారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

### పరీక్షల నిర్వహణలో
# నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. న్యాయం కోసం ఉధృతంగా పోరాడుతున్న విద్యార్థులకు తన పూర్తి మద్దతును ప్రకటిస్తూ.. దేశ భవిష్యత్తును ఇలాంటి కుళ్ళిన, అసమర్థ వ్యవస్థల మీద ఎంతమాత్రం నిర్మించలేమని హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంలో గతంలో తెలంగాణను కుదిపేసిన ఒక చేదు జ్ఞాపకం మళ్లీ తెరపైకి వచ్చిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 2019లో తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాలను అస్తవ్యస్తం చేసి, పలువురు విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన 'గ్లోబరేనా' సంస్థే ఇప్పుడు కేవలం తన పేరును మార్చుకుని, సీబీఎస్ఈ నుంచి అంతకంటే పెద్ద కాంట్రాక్ట్‌ను దక్కించుకోవడం అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు. కేంద్ర బోర్డు నిర్లక్ష్యం వల్లే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇంత పెద్ద గందరగోళం నెలకొందని విమర్శించారు. నాడు గ్లోబరేనా వ్యవహారంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిం చిందని కేటీఆర్ గుర్తుచేశారు. లోపాలను వెలికితీసేందుకు తక్షణమే ముగ్గురు నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తప్పు చేసిన సంబంధిత అధికారులను పదవుల నుంచి తక్షణమే తొలగించామని కేటీఆర్ వివరించారు. అంతేకాకుండా, బాధ్యురాలైన సదరు సంస్థపై కోర్టులో చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకున్నామని ప్రస్తావించారు. ఇంతటి చెడ్డ పేరు ఉన్న ఒక అసమర్థ సంస్థను సీబీఎస్ఈ బోర్డు ఎలా నమ్మిందని కేటీఆర్ ప్రశ్నించారు. కేవలం ఆ సంస్థకు లబ్ది చేకూర్చేందుకే బోర్డు తన నిబంధనలను పదే పదే మార్చిందని ఆయన ఆరోపించారు. ఒక చిన్న పేరు మార్పు పక్రియతో పాత తప్పులను దాచిపెట్టి, లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో, భవిష్యత్తుతో ఆడుకోవడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. నిరుద్యోగం, పరీక్షల లీకేజీలు, తప్పుడు మూల్యాంకనాలతో దేశంలోని విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నారని, లక్షలాది మంది మానసిక క్షోభకు కారణమైన ఈ మార్కుల వివాదానికి కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి కచ్చితంగా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. బాధితులైన విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## ఎస్ఐఆర్‌పై విమర్శలు సరికాదు

మొదటిపేజీ తరువాయి..

జాబితాలను సిద్ధం చేస్తున్నందుకు ఎన్నికల అధికారులను ప్రశంసించారు. దిల్లీలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "15 లక్షలకు పైగా బూత్ స్థాయి ఏజెంట్లు, అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల జిల్లా, రాష్ట్ర అధ్యక్షుల పర్యవేక్షణలో 11 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు, అసిస్టెంట్ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు ఈ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను రూపొందిస్తున్నారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్నవారందరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు. వారందరూ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒక దానిని తయారుచేయడానికి ఎన్నికల సంఘానికి డిప్యూటేషన్‌పై ఉన్నారు. సీఈసీతో కలిసి పనిచేస్తున్న దేశంలోని ప్రముఖ న్యాయవాదులందరికీ, అలాగే 11 లక్షల బూత్ స్థాయి అధికారులు, 15 లక్షల బూత్ స్థాయి ఏజెంట్లకు వందనాలు" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియ కింద 18 ఏళ్లు పైబడిన అర్హులైన పౌరులందరినీ ఓటర్ల జాబితాలో చేర్చనున్నట్లు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రకటించారు. అదే సమయంలో మరణించిన వ్యక్తులు, వేరే ప్రాంతాలకు తరలివెళ్లిన వారిని, విదేశీ ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగిస్తున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ దేశంలోని అత్యున్నత న్యాయస్థానం పరిశీలనను తట్టుకోవడమే కాకుండా తన రాజ్యాంగ, చట్టపరమైన విధిని నెరవేర్చడంలో కూడా అపారమైన విజయాన్ని సాధించిందని గుర్తు చేసుకున్నారు.కాగా, ఎస్ఐఆర్ ప్రక్రియపై జరిగిన న్యాయపోరాటంలో ఈసీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట దక్కింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ కసరత్తు రాజ్యాంగబద్ధమేనని, ఆ అధికారం ఈసీకి ఉందని సుప్రీంకోర్టు బుధవారం స్పష్టం చేసింది. చట్టాలను ఈసీ అతిక్రమించిందన్న వాదనలకు తిరస్కరించింది. రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ నిర్వహణ ఆవశ్యకతపై ఈసీ తెలిపిన కారణాలను సమర్థిస్తూ తీర్పునిచ్చింది.నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలన్న రాజ్యాంగ ఆదేశాలను ఎస్ఐఆర్ ముందుకు తీసుకెళ్తుందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ ధర్మాసనం పేర్కొంది. ఓటరు జాబితాలో పేరును తొలగించినంత మాత్రాన దేశ పౌరసత్వాన్ని కోల్పోయినట్లు కాదని వెల్లడించింది. ఓటర్ల జాబితా పౌరసత్వాన్ని నిర్ధారించే చట్టబద్ధమైన పత్రమేమీ కాదని అభిప్రాయపడింది. సాధారణ ఓటర్ల జాబితా సవరణ కంటే ఎస్ఐఆర్ భిన్నంగా ఉన్నంత మాత్రాన దీనిని కొట్టివేయలేమని తెలిపింది. ఎస్ఐఆర్ విషయంలో ఈసీ తన పరిధి దాటి వ్యవహరించలేదని స్పష్టం చేసింది.కాగా, గతేడాది జూన్‌లో ఈసీ బిహార్‌లో తొలుత ఎస్ఐఆర్ ప్రక్రియను చేపట్టింది. ఆ రాష్ట్రంలో ఏకంగా 65 లక్షల మంది పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 నిబంధనల ప్రకారం ఇంత పెద్ద ఎత్తున ఎస్ఐఆర్ నిర్వహించే అధికారం ఎన్నికల కమిషన్‌కు లేదని పిటిషన్లు వేశారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజాగా ఎస్ఐఆర్ నిర్వహించేందుకు ఈసీకి పూర్తి అధికారం ఉందని తీర్పునిచ్చింది.

## గ్రీన్‌కార్డు దరఖాస్తు దారులకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

తాజాగా ప్రకటించింది. తాత్కాలిక వీసాలపై ఉన్నవారు గ్రీన్ కార్డ్ పొందాలంటే తమ స్వదేశంలోనే దరఖాస్తు చేసుకోవాలని గత వారం అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ప్రకటనతో హెచ్1బీ వీసాదారులు, విదేశీ విద్యార్థులు, తాత్కాలిక ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిపై తాజాగా డీహెచ్ఎస్ వివరణ ఇచ్చింది. ఈ నిబంధన ఎప్పట్నుంచో ఉందని, ఇమిగ్రేషన్ అధికారులకు తమ విచక్షణాధికారాన్ని గుర్తు చేయడానికే గత వారం తాము మార్గదర్శకాలు విడుదల చేశామని తెలిపింది. రఖాస్తుదారుడి పరిస్థితులు, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ ప్రయోజనాల వంటి అంశాలను పరిశీలించి అతడు అమెరికాలో ఉండాలా, స్వదేశానికి వెళ్లాలా అనే విషయంపై ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని డీహెచ్ఎస్ తెలిపింది (ఉస॥ని అజీసట ఖసనీఇ॥బబ). ప్రత్యేకించి అమెరికా ఆర్థిక వ్యవస్థకు మేలు చేసే లేదా జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన ఉద్యోగాల్లో ఉన్నవారికి మినహాయింపులు లభించే అవకాశం ఉందని యూఎస్‌సీఐఎస్ ఇప్పటికే సంకేతాలు ఇచ్చింది.

## తెలుగు రాష్ట్రాల్లో తగ్గని ఎండల తీవ్రత

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితులు లేవని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో భిన్నవాతావరణం కొనసాగుతున్నది. తెల్లవారుజామున, రాత్రివేళలో వర్షం కురుస్తుండగా.. మిగతా సమయంలో ఎండలు దంచికొడుతున్నాయి. 17 జిల్లాల్లో 45 డిగ్రీలకుపై గా గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. మంచిర్యాల జిల్లా తాండూరులో అత్యధికంగా 46.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లో 46.3 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 46.2 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో వర్షపాతం కొద్దిగా ఆశించినస్థాయిలో ఉన్నప్పటికీ దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఇది దేశవ్యాప్తంగా రుతుపవనాల విస్తరణపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది. వాతావరణంలో నెలకొన్న ఈ అనిశ్చితి దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకొంటూ, పంటల ప్రణాళికలను రూపొందించు కోవాలని వాతావరణ



నిపుణులు హెచ్చరించారు. 2026 నైరుతి రుతుపవనాల కాలానికి సంబంధించిన తుది దీర్ఘకాలిక వాతావరణ అంచనాలను భారత వాతావరణ శాఖ విడుదల చేసింది. ఈ సీజన్‌లో తెలంగాణలో సాధారణం, అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్టు తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్‌తోపాటు మధ్య తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు వెల్లడించింది. ఈ వర్షాలు భూగర్భ జలవనరుల పునరుద్ధరణకు ఎంతో ఉపయోగపడుతాయని వివరించింది. సంవత్సరం వానకాలం ఎల్‌నినో ప్రభావంతో 2018 మాదిరిగానే ఉంటుందని వాతావరణ నిపుణులు వెల్లడించారు. తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. 2025 సంవత్సరం మాదిరి వర్షాలను ఆశించవద్దని తెలంగాణ వెదర్‌మ్యాన్ సూచించారు. జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షాలు ఉంటాయని, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణంకంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని అంచనా వేశారు. అయినప్పటికీ.. 2014-15లా సాధారణ వర్షపాతం 905.4 మి.మీ. కురువాల్సి ఉండగా కేవలం 562.1 మి.మీ. కురిసినంత తీవ్రంగా ఉండకపోవచ్చని తెలిపారు. గత 5-6 సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం రుతుపవన వర్షాలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఏడాది దక్షిణ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాల లోటు తీవ్రంగా ఉంటుందని, మధ్య తెలంగాణలో మంచి వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఈ ఏడాది రెండో వారంలో రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ఆరంభం ఉంటుందని చెప్పారు.

## అక్రమ మొరం తరలిస్తున్న వాహనాలు సీజ్

**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ మే 30:** ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రాంతం నుండి తరలిస్తున్న అక్రమము వాహనాలను శనివారం ఆర్మూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సీ చేసి స్థానిక ఆర్మూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. సాయంత్రం మూడు గంటలకు మగిడి గ్రామ శివారులోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో ప్రభుత్వము నుండి ఎటువంటి అనుమతి లేకుండా ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకంగా,ఎటువంటి సంబంధిత శాఖ నుండి అనుమతులు లేకుండా అక్రమంగా వాహనాల్లో మొరం తరలిస్తుండగా మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మూడు జెసిబిలు, ఒక టిప్పర్,6 ట్రాక్టర్లు లను స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఆర్మూర్ పోలీస్ స్టేషన్ కు తరలించి తదుపరి విచారణ నిమిత్తం ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ కు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు తీసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

### పార్టీ బలోపేతానికి కార్యకర్తలు
## సమిష్టిగా కృషి చేయాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, మే 30 (సాక్ష్యం):** మల్లాపూర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించి పనిచేయాలని సూచించారు. ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఆదరణను మరింత విస్తరించేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి



తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, తండా వాసు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ప్రపంచ పొగాకు వ్యతిరేక
## దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**మహబూబ్‌నగర్, మే 30 (సాక్ష్యంబ్యూరో)** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామయ్యబౌలి వద్ద జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కృష్ణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి పురవీధుల గుండా శిల్పరామం వరకు కొనసాగింది. అనంతరం పాల్గొన్న అధికారులు, సిబ్బంది మానవహారంగా ఏర్పడి పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డా. కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా పొగాకు వాడకం వల్ల కలిగే ప్రాణాంతక వ్యాధులు, క్యాన్సర్ ముప్పులపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ థీమ్ "అమ్మాస్కింగ్ ద అప్పీల్ : కౌంటేరింగ్ నికోటిన్ అండ్ టొబాకో అడ్డిక్షన్" అని పేర్కొన్నారు.



సిగరెట్లు, బీడీలు, హుక్కా, గుట్కా, ఖైనీ, జర్దా వంటి పొగాకు ఉత్పత్తుల్లో నికోటిన్ ఉండి, అది త్వరగా వ్యసనానికి గురిచేస్తుందని తెలిపారు. పొగాకు వినియోగం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, నోరు మరియు గొంతు క్యాన్సర్లు, గుండె జబ్బులు, పక్షవాతం వంటి తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా పొగ తాగడం కంటే పొగాకు నమలడం వల్ల సుమారు 30 రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారని తెలిపారు. ధూమపానం చేసే వ్యక్తుల పక్కన ఉండే కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లలు మరియు వృద్ధులు కూడా సెకండ్‌హ్యాండ్ స్మోకింగ్ కారణంగా అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. పొగాకు అలవాటును పూర్తిగా మానుకోవడం ద్వారా క్యాన్సర్ ముప్పు తగ్గి గుండె, ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఆయుష్షు కూడా పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా. శశికాంత్, చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ అధికారి డా. పులి విద్య, డా. విజయ్, డా. మమత, హెల్త్ ఎడ్యుకేటర్లు నాగరాజు శెట్టి, హన్మంతు, నాగరాజు, సీహెచ్ఓ వరమ్మ, అశోక్‌రాజు, డీపీఓ సీతారాం, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### హన్మకొండ తెలంగాణ రాజ్యాధికార పార్టీ
## కార్యాలయంలో ఘనంగా పటేల్ వనజక్క జన్మదిన వేడుకలు

**– పార్టీలో కీలక బాధ్యతల నియామకాలు – నూతన నాయకులకు నియామక పత్రాల అందజేత**

**హనుమకొండ 30 మే (సాక్ష్యం)** హన్మకొండలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో శనివారం పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పటేల్ వనజక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ అధ్యక్షతన పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వనజక్క గారికి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా రాచకొండ ప్రవీణ్ ను నియమిస్తూ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. నంతరం పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాలతో, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి అశోక్ ముదిరాజ్ సూచనల మేరకు హన్మకొండ జిల్లా కమిటీలో పలు కీలక నియామకాలు చేపట్టారు. హన్మకొండ జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలిగా షన్ను కుమారిని, జిల్లా కార్యదర్శిగా బాలినే జగన్ మోహన్ ను, జిల్లా ప్రచార కార్యదర్శిగా లిగోవిందుల జనార్ధన్‌లిను నియమించడం జరిగింది. ఈ నియామక పత్రాలను పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పటేల్ వనజక్క, జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటేష్ గౌడ్, నూతనంగా నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా నియమితులైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుండి ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆశయాలను మరింత విస్తృతంగా తీసుకెళ్తామని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల రాజ్యాధికార సాధన కోసం పార్టీ చేస్తున్న ఉద్యమాన్ని ప్రజల్లో మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎదుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి సత్యనారాయణ, పుట్ట రాజు, గిరిగాని బిక్షపతి గౌడ్, బాలినే లక్ష్మి, సాయిని నరేందర్, రేవంత్, సది, వారహి శ్రీనివాస్, అడ్వకేట్ పావని, అరకటి శ్రీనిధి, మార్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### తార్నాక సుప్రీత హాస్టల్లో
## యువతి అనుమానాస్పద మృతి

**సికింద్రాబాద్, మే 30 (సాక్ష్యం) :** తార్నాకలోని ఓ హాస్టల్ గదిలో యువతి మృతదేహం లభ్యమవడంతో స్థానికంగా కలకలం రేగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అఫ్రీన్ బీ (25) అనే యువతి తార్నాక స్ట్రీట్ నెంబర్ 3 లోని సుప్రీత హాస్టల్‌లో నివాసం ఉంటూ ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తోంది. శుక్రవారం ఉదయం ఆమె తన గదిలో ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, యువతి సుమారు ఎనిమిది నెలల క్రితం కుటుంబ సభ్యుల నుంచి విడిగా ఉంటున్నట్లు తెలిసింది. మృతికి గల కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నివేదిక, కుటుంబ సభ్యుల వాంగ్మూలాల ఆధారంగా పూర్తి వివరాలు



వెల్లడయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఆపదలో అండగా ప్రజా ప్రభుత్వం

**– ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆసరా**

**ఏటూరునాగారం, మే 30, (సాక్ష్యం) :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు చేయూతగ నిలుస్తుందని, ఆరోగ్య పరిస్థితులు బాగో లేక ఆసుపత్రుల పాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. మండలంలోని 12 మంది లబ్ధిదారులకు మూడు లక్షల ఏనబై వేల రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకుడు చిటమట రఘు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా సెక్రెటరీ ఎండి ఖలీల్ ఖాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ఆర్టీఏ మెంబెర్ వసంత శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా నాయకులు తాజుద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వార్డ్



మెంబర్ వావిలాల నర్సింహారావు, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, సర్పంచ్ గద్దల నవీన్, మండల యూత్ అధ్యక్షుడు గంట కృష్ణ ఠాగూర్, టౌన్ యూత్ అధ్యక్షుడు బండారు లక్కి , మండల యోత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సర్వ సాయి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సిరాజ్, వార్డు మెంబర్లు ఉమ్మగాని రమేష్, నగవత్ కిరణ్, చామర్తి కిషోర్, కే రంజిత్, మండల నాయకులు గంపల శివ, గోపాల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలు సవ్యంగా జరుగుతున్నాయి

**– కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దేవెంధర్**

**ఏటూరునాగారం, మే 30, (సాక్ష్యం) :** ఏటూరునాగారం ఏజెన్సీ మండలాల్లోని జీసీసీ, ఐకేపీ దాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం జిల్లా కార్యదర్శి గుడ్ల దేవెంధర్ సందర్శించారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలోని రైతులను కలిసి అక్కడి పరిస్థితులు ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతుల దాన్యం కాంటాలు వేసి ఇప్పటి వరకు 20 టన్నుల పై బడి సరఫరా చేశారని ఇంకా మిగిలి ఉన్న దాన్యాన్ని కూడా వారం రోజుల్లో పూర్తి స్థాయిలో మిల్లులకు తరలించడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని, అకాల వర్షాలు కురిసినా దాన్యం తడిసినా కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటామని దేవేంధర్ ఓ ప్రకటనలో తెలిపారు.



## ఘనంగా అమ్మ మాట అంగన్వాడీ బాట

**– అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలను నమోదు చేయించాలి**

**– స్వాగత కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి**

**వర్ధన్నపేట, మే 30(సాక్ష్యం):** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నూతన విద్యా సంవత్సరానికి అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల నమోదు స్వాగత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి స్వయంగా మాల కాలనీలో ఇంటింటికి తిరుగుతూ చిన్నారుల తల్లిదండ్రులను కలిసి అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలను నమోదు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక, మేధో వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు అక్షరాభ్యాసం, పుస్తకాలు, పూలదండలు అందజేసి ఘనంగా



స్వాగతం పలికారు. చిన్నారులతో కలిసి ఉత్సాహంగా గడిపిన చైర్మన్ వారికి విద్యాభ్యాసం పట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఒకటోవ వార్డు కౌన్సిలర్ బెజ్జం పాపరావు, అంగన్‌వాడీ సూపర్ వైజర్ లలిత, అంగన్వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లందలో ఘనంగా బడిబాట

**– చిన్నారులకు అక్షరాభ్యాసం**

**వర్ధన్నపేట, మే 30:** వర్ధన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వ పరిధిలోనీ ఇల్లంద గ్రామంలో మన ఊరు - మన అంగన్‌వాడీ నినాదంతో అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ బేతి సాంబయ్య తన చేతుల మీదుగా చిన్నారులకు స్లెట్, బలపాలు అందించి అత్యంత శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసం (ఓనమాలు) చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన ముందస్తు ప్రాథమిక విద్య అందుతుందని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అవగాహన కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వీధుల్లో చిన్నారులు, తల్లులు, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి ఒక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లేకార్డులు ప్రదర్శిస్తూ అంగన్‌వాడీ విద్య ప్రాముఖ్యతను



వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ పిల్లల చేత అక్షరాలు దిద్దించారు. కార్యక్రమం చివరలో చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను గ్రామస్తులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో సిడిపిఓ డిబోరా, పంచాయతీ కార్యదర్శి శంకర్రావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, స్థానిక అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ విద్యాలయం విద్యార్థికి ఉన్నత ఉద్యోగం

**పాలకుర్తి మే30 (సాక్ష్యం):** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సిద్ధార్థ విద్యాలయం పూర్వ విద్యార్థి దేవసాని రాము (తండ్రి: పోతన, బమ్మెర (గ్రామం) ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ డీ.ఇ షా లో ఇంజనీర్‌గా ఎంపికై, సంవత్సరానికి రూ. 31 లక్షల ప్యాకేజీతో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉద్యోగం పొందారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాలయం ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. దేవసాని రాము మాట్లాడుతూ, తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ,సిద్ధార్థ విద్యాలయానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాలయం కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ, ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. రాము సాధించిన ఈ ఘనవిజయం పాఠశాలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆసరా

**50కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి, మే 30 (సాక్ష్యం):** నిరుపేద కుటుంబాలకు చేయూత నిచ్చి ఆదుకోవడమే తమ ఉదేశ్యం అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాయపర్తి మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పల్లె నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఫౌండేషన్ తరపున ఆ కుటుంబనికి 50కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను అందజేశారు. పేదలు, నిస్సహాయులకు అండగా నిలవడమే మా ఫౌండేషన్ యొక్క నిరంతర ధ్యేయం అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, స్థానిక సర్పంచ్ లకావత్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు మందపురి సతీష్, చెంగేలా ఇందిరా, పల్లె స్వప్న, గ్రామస్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా దుద్దిల్ల
## శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసిన డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్**



**భూపాలపల్లి (సాక్ష్యం) న్యూస్ మే 30:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 57వ జన్మదిన పురస్కరించుకొని ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధానకార్యదర్శి మాట్టేవాడ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీసీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్ హాజరై కేక్ కట్టింగ్ చేసినారు అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధరబాబు మొట్టమొదటి తెలంగాణ బిల్లు ను ప్రవేశపెట్టిన నాయకుడు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను సిద్ధించాలని తన మంత్రి పదవి సైతం రాజీనామా చేసిన మహోన్నత మైన నాయకుడు శ్రీధర్ బాబు అంతేకాకుండా దావున్ నుండి లక్షల పెట్టుబడులు తీసుకవాచి ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన నాయకుడు శ్రీధర్ బాబు వారు ఇలాంటి పుట్టినా రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుణ్ణి మనస్ఫూర్తిగా ఆ దేవున్ని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా నిత్య కళ్యాణం

## – స్వామివారి సేవలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి

**యాదగిరి కొండ సాక్షి న్యూస్..**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో వీకెండ్ సెలవులు రావటంతో యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది.వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపడుతోంది.క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు,ఆలయ మాఢ వీధుల్లు,కళ్యాణకట్ట, పుష్కరిణి,కొండపైబస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నవి.. ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న జస్టిస్ వి. సుజాత హై కోర్ట్ జడ్జి ఆంధ్ర ప్రదేశ్ వీరికి వేద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





### ఒక్క గింజ లేకుండా ప్రభుత్వం

# వడ్లు కొనాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్

**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్...**
శనివారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలో పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గాడి తప్పిపోయింది రైతులను పట్టించుకునే నాధుడు లేడు ఉత్తంకుమార్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉంది బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు పర్యటన చేసేంతవరకు వడ్లను కొనే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు ఎక్కడ కుప్పలు అక్కడే ఉన్నాయి. అన్నదాతలు హరిగోస పడుతున్నారు లారీలలో కనీసం వడ్లు తరలించే పరిస్థితి కూడా లేదు మంత్రులు సీఎం ఎవరు కుమ్ములాటలు వాళ్లకు ఉన్నాయి. రైతుల కష్టాలు వాళ్లకు హాస్యాస్పదంగా అనిపిస్తుంది రైతులను హేళన చేసి అవమానిస్తున్నారు. ఈ రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇన్స్టాగ్రామ్ లో రీల్స్ కే పరిమితం అవుతున్నారు. వరంగల్ డిక్లరేషన్ ఎక్కడ పోయిందని ఎద్దేవా చేశారు. ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారని ఎంత మంది కౌలు రైతులకు డబ్బులు ఇచ్చారు....? ఇంత దరిద్రమైన ప్రభుత్వం ఎన్నడూ చూడలేదు కమిషన్ కక్కుర్తిలో ఉన్న ఆసక్తి ప్రజా పాలన పైన లేదు కేంద్ర ప్రభుత్వమే అన్ని ఇస్తున్న కూడా కనీసం వాటిని ఎలా వినియోగించుకోవాలో తెలియని దద్దమ్మలు ఈ రాష్ట్రంలో ఉన్నారు. కావున తక్షణం ఒక్క గింజ లేకుండా ప్రభుత్వం వడ్లు కొనాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మండల అధ్యక్షులు గుంటుపల్లి మహేశ్వరి సత్యం ,జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య,కొప్పుల యాదిరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ,మండల కౌన్సిల్ మెంబర్ మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ ,పట్టణ కార్యదర్శి దొమ్మట ప్రభాకర్ ,ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ ,పలువుల సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# వరికొయ్యలు కాల్చడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన

## – సర్పంచ్ స్నేహ దుర్గయ్య

**కోదాడ మే 30, (సాక్ష్యం)**
గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య ఆధ్వర్యంలో వరికొయ్యలు కాల్చడం వల్ల కలిగే అనర్థాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఓ ఝాన్సీ మాట్లాడుతూ వరికొయ్యలు కాల్చడం వల్ల పర్యావరణానికి, భూమి సారానికి మరియు మన ఆరోగ్యానికి కలిగే నష్టాలను వివరించారు. రైతులు ఈ విధానాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణాన్ని కాపాడాలని సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకరశెట్టి కోటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవిత రెడ్డి గారు,వార్డు మెంబర్లు బండి చిన్న కోటయ్య, మదురి కృష్ణారావు,రాధ, పిడమర్తికరుణ, ముడియాల నాగిరెడ్డి,కుర్రవెంకన్న, బొర్రా అరుణ,శ్రావణి,గ్రామ శాఖ జాబిశెట్టి నాగప్రసాద్, దేవాలయ చైర్మన్ ఇర్ల వరహాల రెడ్డి, రైతులు పాల్గొన్నారు



### వరికొయ్యలు కాల్చవద్దు

# బహిరంగ వ్యర్థాలు కాల్చవద్దు

## – దోరకుంట గ్రామస్తులకు అవగాహన కల్పించిన ఆర్డీవో సూర్యనారాయణ

**కోదాడ మే 30, (సాక్ష్యం)**
దోరకుంట గ్రామపంచాయతీ కార్యాలయం నందు శనివారం సర్పంచ్ పాలకి సురేష్ అధ్యక్షతన గ్రామంలో వరి కాల్చవద్దు, బహిరంగ వ్యర్థాలు కాల్చవద్దు అనే అంశంపై గ్రామసభ నిర్వహించారు. ఆర్డీవో సూర్యనారాయణ హాజరై మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంతోష్ గారు ఏ.డి.ఏ ప్రశాంతి అగ్రికల్చర్ ఆఫీసర్ మహేష్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు రైతులు ,ప్రజలు పాల్గొన్నారు.




### తెలంగాణ రాష్ట్ర అవతరణ

# దినోత్సవం రోజు ఉద్యమకారులు మిస్ కావద్దు

**మిర్యాలగూడ డివిజన్ మే 30 (సాక్ష్యం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణ ఉద్యమకారులను సన్మానిస్తున్నామని సన్మాన కార్యక్రమంలో ఏ ఒక్క ఉద్యమకారుడు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులపై ఉందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఉద్యమకారుల ఫోరం నాయకులు తాళ్లపల్లి రవి మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ బంటు వెంకటేశ్వర్లు తెలిపారు శనివారం స్థానిక అమరుల స్థూపం వద్ద దామరచర్ల అడవిదేవులపల్లి మండలాలకు చెందిన ఉద్యమకారుల వివరాలు నమోదు చేసి మాట్లాడారు ఉద్యమంలో పాల్గొన్న అందరూ ఉద్యమకారులను గుర్తించి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు అదే రోజు నిర్వహించనున్న కళాకారుల ఆటపాట కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు దిలావర్పూర్ సర్పంచ్ బెజ్జం సాయి కొండారపు నాగేశ్వరరావు నీలకంఠం నాయక్ మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ బిఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

## – వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

**వర్ధన్నపేట, మే 30(సాక్ష్యం):**
ధాన్యం కొనుగోలులపై బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలని కొనుగోలు సమస్యతో రైతులు ఎవ్వరూ చనిపోలేదని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ లు మాట్లాడారు. మక్కజొన్నకు మద్దతు ధర కల్పించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని వారు బీజేపీ బిఆర్ఎస్ పార్టీలపై విరుచకపడ్డారు. ధాన్యానికి కనీస మద్దతు ధర ఏంఎస్పి అమలును కేంద్రం పట్టించుకోలేదని, రైతులు నష్ట పోకుండా రాష్ట్రమే మద్దతు ధరకు కొనుగోలు చేసిందన్నారు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి 3వేల కోట్ల భారం పడిందని కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల టన్నులకే అనుమతి ఇచ్చింది కానీ రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 24 లక్షల టన్నులు కొనుగోలు చేసిందన్నారు. ఈ సీజన్లో దేశములో అత్యధిక మొత్తములో ధాన్యం కొనుగోలు చేసిందే తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు,మహారాష్ట్ర, కేరళ మొత్తంగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో వన్ పర్సెంట్ కొనుగోలు చేయలేదని మద్దతు ధర అసలే కల్పించాలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థాయిలో గడిచిన పదేళ్లలో ఎప్పుడూ బిఆర్ఎస్ వరి ధాన్యం కొనుగోలు చేయలేదు అన్నారు. తాలు పేరిట, మట్టి రాళ్ళ పేరిట, మ్యాచర్ పేరిట, కొరివిలు పెట్టి మిల్లర్లతో కుమ్మకై రైతులను హరి గోస పెట్టారని పేర్కొన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు బ్యాంకు లో పడాలంటే కనీసం 6,7 నెలలు పట్టేది. అదే రేవంత్ రెడ్డి సర్కార్ లో ధాన్యం కొనుగోలు పూర్తయ్యాక 72గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయాన్నారు. సన్న వడ్లకు బోనస్, సన్న బియ్యం దేశములో ఎక్కడ ఇవ్వడం లేదు అని కేవలం రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రమే ఇస్తుందన్నారు. నాడు రైతు సంక్షేమాన్ని విస్మరించి నేడు రాజకీయ మైలేజీ కోసం మాటల దాడులకు దిగడం బిఆర్ఎస్ వాళ్ల నిస్సహాయత కు నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు టెంపుల్ డైరెక్టర్ భీమా నాయక్, వర్ధన్నపేట మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ సిరిపెల్లి వాణి కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు వేగవంతం చేస్తాం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మహబూబ్‌నగర్, మే 30 ( సాక్ష్యం బ్యూరో )**
ఉమ్మడి పాలమూరు జిల్లాలో పాలమూరు--రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు అన్ని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేసి చరిత్రలో నిలిచిపోయే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర మండలం అజిలాపూర్ గ్రామంలో రూ.32.05 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి అభివృద్ధి, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డితో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా అజిలాపూర్, గద్దెగూడెం, వెంకటాయపల్లి గ్రామాలకు చెందిన 1400 ఎకరాల ఆయకట్టుకు కోయిల్‌సాగర్ నుంచి సాగునీరు అందుతుందని తెలిపారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చి ఉమ్మడి పాలమూరు జిల్లాలో పాలమూరు--రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా తదితర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పాలమూరు --రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తి చేశామని చెప్పడం అసత్యమని, ఇప్పటి వరకు ఒక్క ఎకరాకు కూడా నీరు అందలేదని అన్నారు. జూన్ 4, 5 తేదీల్లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో కలిసి ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, పెండింగ్ పనులను పరిశీలించి అవసరమైన నిధులు విడుదల చేస్తామని వెల్లడించారు. జూరాల నుంచి ప్రారంభించి కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, నార్లాపూర్, ఉద్దండాపూర్ రిజర్వాయర్లను సందర్శించి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, పెండింగ్ బిల్లుల చెల్లింపులకు అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ, పునరావాసం, పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించి పాలమూరు--రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ సహా అన్ని పెండింగ్ పనులను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కొడంగల్, నారాయణపేట, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, పాలమూరు--రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులను వచ్చే రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కోరిన చౌదరిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సానుకూలంగా స్పందించిన మంత్రి, దానిని మంజూరు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కోయిల్‌సాగర్ కాలువల మరమ్మతులకు రూ.150 కోట్లు మంజూరు చేస్తే అదనంగా 22 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని తెలిపారు. చౌదరిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.87 కోట్ల ప్రతిపాదనలు పంపామని, వాటికి అనుమతులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా ఎస్పీ డి. జానకి, సర్పంచ్ అనంతమ్మ, మాజీ జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రం సందర్శన :**
అజిలాపూర్ శివారులో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి సందర్శించారు. కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చెల్లింపులపై రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన అనంతరం ఎంఎస్పీ మొత్తాలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని రైతులు మంత్రులకు తెలిపారు.



# కిశోర బాలికల సాధికారతే సమాజాభివృద్ధి మంత్రి సీతక్క

**సాక్ష్యం న్యూస్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ 30**
రంగారెడ్డి జిల్లా కిశోర బాలికల సాధికారతే సమాజాభివృద్ధికి పునాది విద్య, ఆరోగ్యం, సంస్కారం జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయి పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి మరియు మహిళా & శిశు సంక్షేమం శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ – స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి మరియు మహిళా & శిశు సంక్షేమం శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అమ్మ మాట–అంగన్వాడీ బాటా కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లలకు యునిఫామ్ లు విధ్యారాంబ సర్టిఫికేట్ లను మంత్రి చిన్నారులకు అందజేశారు. మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ – స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కిశోర బాలికల సాధికారత, విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసం మరియు నాయకత్వ లక్షణాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల బాలికలను చిన్న వయస్సు నుంచే గుర్తించి వారికి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా భవిష్యత్తులో వారు ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలు వంటి ఉన్నత స్థానాలను అధిరోహించే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. విద్య జీవితాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధమని నెల్సన్ మండేలా చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, బాలికలు విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించడం, ఇంటి పనుల్లో భాగస్వాములు కావడం, శ్రమకు విలువ ఇవ్వడం వంటి అంశాలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమన్నారు. సెల్‌ఫోన్‌ను వినోదం కోసమే కాకుండా జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించే వరకు అంకితభావంతో కృషి చేయాలని బాలికలకు పిలుపునిచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొంటూ, పోషకాహారం తీసుకోవడం, స్థానికంగా లభించే సహజ ఆహార పదార్థాలను వినియోగించడం, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. విద్య ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు అందించడంతో పాటు వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు, వ్యాపార ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యత్వం ద్వారా ఆర్థిక భద్రతతో పాటు సామాజిక మద్దతు కూడా లభిస్తుందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది కిశోర బాలికలు "స్నేహ" కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారని, వారికి సైకిల్ శిక్షణ, నాయకత్వ వికాసం, వ్యక్తిత్వాభివృద్ధి, ఆరోగ్యం, విద్య తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సాధికారత కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. బాలికలు తమ ప్రతిభను గుర్తించి చదువు, క్రీడలు, కళలు, నాయకత్వం తదితర రంగాల్లో రాణించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు గత రెండు దశాబ్దాలుగా గ్రామీణాభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో విశేష సేవలందిస్తున్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు బ్యాంకు రుణాలు పొంది వివిధ జీవనోపాధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావం, మారుతున్న జీవనశైలుల నేపథ్యంలో కిశోర బాలికలకు సరైన మార్గనిర్దేశం అవసరమని, ఈ నేపథ్యంలో స్నేహ గ్రూపులు మంచి పౌరులుగా ఎదగడానికి వేదికగా నిలుస్తాయని చెప్పారు. ప్రతి బాలిక స్నేహ గ్రూపులలో సభ్యత్వం పొందడమే కాకుండా చురుకుగా పాల్గొనాలని సూచించారు. బాల్య వివాహాలపై ప్రత్యేకంగా స్పందించిన కలెక్టర్, 18 సంవత్సరాలు నిండకముందు ఏ బాలికకూ వివాహం జరగకుండా సంఘాలు, గ్రామస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. బాల్య వివాహాల వల్ల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తెలిపారు. విద్య ద్వారానే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రతి బాలిక నాణ్యమైన విద్యను అభ్యసించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చదువుకు దూరం కాకూడదని సూచించారు. బాలికల చదువుకు ఆటంకం కలిగించే పరిస్థితులను సంఘాలు గుర్తించి నివారించాలని పిలుపునిచ్చారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా పోషకాహారం, ఆరోగ్య పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై కూడా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. భద్రత అంశం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ గ్రామాల్లో మహిళలు, బాలికలకు ఇబ్బందులు కలిగించే అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారంలో అధికారులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. సెల్‌ఫోన్ వినియోగంపై విద్యార్థినులకు సూచనలు చేస్తూ, మొబైల్ ఫోన్‌ను అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని, సోషల్ మీడియా, రీల్స్ వంటి వాటికి అధిక సమయం కేటాయించి విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. ఈ వయస్సు విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాల సాధనకు అత్యంత కీలకమని, ప్రస్తుతం కష్టపడితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. స్నేహ గ్రూపుల ద్వారా మంచి అలవాట్లు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని, రంగారెడ్డి జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపే విధంగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మాక్ పార్లమెంటరీలో విద్య, ఆరోగ్యం, హోం శాఖలపై చర్చించడం జరిగింది. మాక్ పార్లమెంటరీ లో స్పీకర్, మంత్రులుగా స్నేహ సంఘాల సభ్యులు మంచి పాత్రను పోషించారని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా నూతన అక్షరాస్యులుగా చదువు నేర్చుకున్న అభ్యాసకులకు, చదువు నేర్పిన వాలంటీర్లకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమం అనంతరం మంత్రి, చేవెళ్ళ శాసన సభ్యులు, కలెక్టర్, ఇతర ఉన్నత అధికారులు కార్యక్రమంలో పాల్గొన్న బాలికలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజన్, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా, జిల్లా అదనపు కలెక్టర్ కె.కిరణ్మయి, విమెన్ కమిషన్ మెంబర్ సదాలక్ష్మి, పిడి డీఆర్డీఏ శ్రీలత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్, పిడి మెప్మా వెంకట నారాయణ, అనిత, డిపిఎంలు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య పాలకవర్గం సభ్యులు, స్నేహ సంఘం సభ్యులు, సిడిపిఒలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## – చిలుకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి




**సికింద్రాబాద్, మే 30 ( సాక్ష్యం):** లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాలయం రైల్వే క్వార్టర్స్ వద్ద సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరస్తులు అనుసరిస్తున్న మోసపూరిత పద్ధతులు, వాటి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులు, వీడియో కాల్స్‌ను ఓపెన్ చేయరాదని, అపరిచితులకు వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీలు వెల్లడించవద్దని సూచించారు. డబ్బులను ఇతరులకు బదిలీ చేసే ముందు పూర్తి స్థాయిలో నిర్ధారించుకోవాలని తెలిపారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే గోల్డెన్ అవర్‌లో 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపిస్తారని, తదనంతరం పూర్తి వివరాలు సేకరించి మోసపోయిన నగదు ఖాతాల్లో హోల్డ్‌లో ఉంటే కోర్టు ప్రక్రియ ద్వారా బాధితులకు తిరిగి అందజేసే అవకాశం ఉంటుందని వివరించారు. సైబర్ నేరస్తుల మోసపూరిత మాటలను నమ్మవద్దని, ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో చిలుకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి, లాలాగూడ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## – తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ ఇన్‌చార్జి సంజీవరావు నాయక్



**కోదాడ మే 30, (సాక్ష్యం)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం నానా తంటాలు పడాల్సి వస్తున్నదని, ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ ఇన్‌చార్జి సంజీవరావు నాయక్ అన్నారు. శనివారం ఆయన కోదాడలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో రబీ పంట కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండడం వల్ల రైతాంగం ఎంతో నష్టపోతున్నదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడంతో రోజుల కొద్దీ పండిన పంటను కాపాడుకోవడం రైతుకు ఇబ్బందిగా మారిందన్నారు. కొనుగోలు కేంద్రంలో తేమశాతం ఎక్కువ ఉందంటూ ఆలస్యం చేస్తున్నారు. ధాన్యాన్ని ఆరబెట్టడానికి రోజుల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే గడపాల్సి వస్తున్నదన్నారు. దళారులకు అమ్మి ూబంఆశీ. తే కనీస మద్దతు ధర రావడం లేదని ప్రభుత్వానికే అమ్మడానికి రైతులు రోజుల కొద్దీ ఎదురు చూడాల్సి వస్తున్నదన్నారు. కానీ తేమ శాతం ఎక్కువుందని, తూకాల్లో తరుగు తీయడంతో రైతులు నష్టపోతున్నారు. గోనె సంచులు, లారీల కొరత కారణంగా ధాన్యాన్ని తరలించడంలో ఆలస్యమవుతున్నదన్నారు. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోయి రైతుకంట కన్నీరే మిగులుతున్నదన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్లముందే కొట్టుకుపోతుంటే వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మబలిదానాలకు పాల్పడుతున్నారు. రైతన్న ప్రాణాలకు, వారి కష్టానికి గుర్తింపు ఇచ్చి వారికి తగిన న్యాయం చేయాలన్నారు. వర్షానికి ధాన్యం కోల్పోయిన రైతుకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కోనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్, ఎల్ ఎస్ రావు ఉపేందర్ గీత శంకర్ రవి శీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంపై ఇంత కక్ష ఎందుకు..?

## – బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ డివిజన్ మే 30 (సాక్ష్యం న్యూస్)** ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన రాజకీయ నాయకుల పాఠశాలలు మరియు కళాశాలలు ఆసుపత్రులు, వ్యాపారాలు మొత్తం తెలంగాణ నుండి ఆంధ్రాకు పంపించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ భవన్ లో బీసీ సంఘం సమావేశం లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పై ఆంధ్ర ప్రాంత నాయకులు పదే పదే విషం చిమ్ముతున్న కూడా వారికి సంబంధించిన వ్యాపార సముదాయాలు మరియు కళాశాల, పాఠశాలలు ,సినిమా థియేటర్లు మొత్తం పూర్తిస్థాయిలో ఆంధ్రా ప్రాంతానికి పంపించాలని ఆయన అన్నారు. నిత్యం తెలంగాణ రాష్ట్రం మీద విషం చిమ్ము తు తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని సిగ్గు లేకుండా వ్యాపారాలు, ఆస్తులు, పాఠశాల లు కళాశాలలో, ఆసపత్రులు తెలంగాణలో ఏర్పాటు చేసుకొని నిత్యం తెలంగాణ ప్రాంత ప్రజల రక్తం తాగుతున్న ఆంధ్ర ప్రాంత నాయకులకు సంబంధించిన వాటిని తక్షణమే ఆంధ్రాకు తరలించకపోతే మాత్రం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏ విధంగా ఉద్యమం చేశామో అదే తరహాలో మళ్లీ ఉద్యమం చేసి మీ వ్యాపార సామ్రాజ్యాలపై దాడులు చేసే పరిస్థితి ఉంటుందని ఆయన హెచ్చరించారు.. తెలంగాణ నాయకులు సిగ్గు లేకుండా ఆంధ్రాలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు లో తెలంగాణకు సంబంధించిన వాళ్లే తెలంగాణ రాష్ట్రాన్ని కించపరిచినట్టుగా. మాట్లాడిన వ్యక్తులను తెలంగాణలో అడుగుపెట్టనివ్వద్దు అని ఆయన అన్నారు ఎన్నో త్యాగా లు పోరాటాలతో వచ్చిన ఈ తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి చీడ పురుగుల వల్ల. అమర వీరుల త్యాగ ఫలితం వృధా అవుతుందని ఆయన అన్నారు ఎంతో మంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే వచ్చిన ఈ తెలంగాణ రాష్ట్రంపై నిత్యం కొంతమంది కుట్రలు చేస్తూ తెలంగాణ ప్రజల ఆత్మ అభిమానాన్ని దెబ్బ తీస్తున్నారని. ఆయన అన్నారు ఇలాంటి తెలంగాణ వ్యతిరేకుల్ని గుర్తించి ప్రభుత్వం రాష్ట్రం ప్రయోజనాల దృష్ట్యా వారిని తెలంగాణ రాష్ట్రం నుంచి బహిష్కరించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ జేఏసీ కన్వీనర్ దాసరాజు జయరాజ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి రవీందర్ గౌడ్, ప్రణయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# వరికొయ్యలు కాల్చవద్దు

## భీక్యాతండ సర్పంచ్ ధారావత్ బాబ్జీ నాయక్



**కోదాడ మే 30, (సాక్ష్యం)** వరికొయ్యలు కాల్చవద్దు అని భీక్యాతండ సర్పంచ్ ధారావత్ బాబ్జీ నాయక్ అన్నారు. శనివారం గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వరికొయ్యలు కాలిస్తే జరిమానా విధిస్తామన్నారు. పర్యావరణం దెబ్బతినే విధంగా వరికొయ్యలు కాల్చకుండా కాంపోస్ట్ ఎరువుగా మార్చుకోవాలన్నారు. వరికొయ్యలు కాల్చకుండా వ్యవసాయ అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ విధానాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# వరికొయ్యలు కాల్చవద్దు

## చిమిర్యాల సర్పంచ్ కొత్తా గురవయ్య



**కోదాడ మే 30, (సాక్ష్యం)** వరికొయ్యలు కాల్చవద్దు అని కొత్తా గురవయ్య అన్నారు. శనివారం గ్రామంలో రైతులకు అవగాహన, కల్పించారు. పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. రైతులు వరికొయ్యలు కాలిస్తే జరిమానా విధిస్తామన్నారు. పర్యావరణం దెబ్బతినే విధంగా వరికొయ్యలు కాల్చకుండా కాంపోస్ట్ ఎరువుగా మార్చుకోవాలన్నారు. వరికొయ్యలు కాల్చకుండా వ్యవసాయ అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ విధానాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగదీష్ కార్యదర్శి వీరబాబు, వీరప్రసాదం, కొండా పూర్ణ, రైతులు, వ్యవసాయ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# కలవరపెడుతున్న గణాంకాలు

## తెలంగాణలో ప్రతి 10 డెలివరీలలో ఆరు సిజేరియన్లే



**హైదరాబాద్ మే 30 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణలో సిజేరియన్ ఆపరేషన్ల సంఖ్య కలవరపెడుతోంది. దేశంలో తెలంగాణలోనే ఎక్కువగా సిజేరియన్లు జరుగుతున్నట్లు నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే గణాంకాలు చెప్తున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రులతో పాటుగా గవర్నమెంట్ ఆస్పత్రులలోనూ ఈ సంఖ్య ఎక్కువగా ఉ ఒడటం గమనార్హం, మరోవైపు ఆస్పత్రులలో డెలివరీల విషయంలో తెలంగాణలో రాష్ట్రం జాతీయ సగటు కంటే ముందుంది. మాతృత్వం అదో అందమైన అనుభూతి. ఆ అనుభూతి కోసం ఎంతోమంది దంపతులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తుంటారు. దేవుడు కరుణిస్తే ఆ దంపతుల ఆనందమే వేరు. వారి ప్రపంచమే మారిపోతుంది. వారింట్లోకి మరో కొత్త మనిషి ప్రవేశిస్తారు. మనిషి ఆశను, ఆలోచనను, బాధ్యతలను రెట్టింపు చేయటమే కాదు.. సంతోషాన్ని, ఆనందాన్ని మూడింతలు చేసేవారే పిల్లలు. అయితే పిల్లల ప్రసవానికి సంబంధించి జాతీయ ఆరోగ్య శాఖ వెల్లడించిన గణాంకాలు ఇప్పుడు కలవరపెడుతున్నాయి. పరిస్థితులు అలా మారుతున్నాయో, లేదా డాక్టర్ల అత్యాశ కారణమో తెలియదు కానీ.. ప్రసవాల్లో సిజేరియన్ల సంఖ్య పెరుగుతోంది. మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ సంఖ్య ఎక్కువగా ఉందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జాతీయ ఆరోగ్య శాఖ నేషనల్ హెల్త్ సర్వే గణాంకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి పది డెలివరీలలో ఆరు సిజేరియన్లే ఉన్నాయనే చేదు నిజం ఆందోళన రేకెత్తిస్తోంది. జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణలో ఎక్కువగా ఉండటం మరింత కలవర పెడుతోంది. దేశంలోనే తెలంగాణలో ఎక్కువగా సిజేరియన్లు జరుగుతున్నట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ విడుదల చేసిన నేషనల్ హెల్త్ సర్వే ఫలితాల్లో వెల్లడైంది. ఆరోగ్య రంగానికి సంబంధించి అనేక రంగాలలో తెలంగాణలో ముందున్నప్పటికీ ఈ సీ సెక్షన్ల విషయంలో మాత్రం లెక్కలు కలవరపెడుతున్నాయి. తెలంగాణలో 98.8 శాతం డెలివరీ కేసులు ఆస్పత్రులలోనే జరుగుతున్నట్లు లెక్కలు చెప్తున్నాయి. ఈ విషయంలో జాతీయ సగటు 90.6 శాతం కంటే తెలంగాణ ముందుంది. అయితే వాటిలో 62. 2 శాతం డెలివరీలు సిజేరియన్ల రూపంలో జరగటం మాత్రం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇక సిజేరియన్లకు సంబంధించి జాతీయ సగటు 27.2 శాతంగా ఉంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి సిజేరయన్లు 52.2 శాతంగా ఉన్నట్లు గణాంకాలు వెల్లడించాయి. ఈ విషయంలో నాగాలాండ్ 13.2 శాతంతో అన్నింటి కంటే ముందుంది. తెలంగాణలోని ప్రైవేట్ ఆస్పత్రులలో జరిగే డెలివరీలలో 83.9 శాతం సిజేరియన్లే ఉన్నాయట. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా సిజేరియన్ల వాటా 48.1 శాతం కావటం గమనార్హం. ఈ విషయంలో జాతీయ సగటు 16.9 శాతంగా ఉంది. ఇక గర్భ నిర్ధారణ అయిన తర్వాత మొదటి వంద రోజుల వరకూ ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడే గర్భిణులు తెలంగాణలో ఎక్కువగా ఉన్నారు. తెలంగాణలోని 81 శాతం మంది గర్భిణులు ఈ మాత్రలను వాడుతున్నారు. ఈ విషయంలో జాతీయ సగటు 54.9 కంటే తెలంగాణ చాలా ముందుంది.


# వ్యవసాయ భూములలో వ్యర్థాలు తగుల పెట్టితే కఠిన చర్యలు తప్పవు

## – మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య

**మిర్యాలగూడ డివిజన్ మే 30 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని వ్యవసాయ భూములలో వ్యవసాయానికి సంబంధించిన వరి కొయ్య కాళ్లు గడ్డి లాంటివి తగలబెడితే కఠిన చర్యలు తప్పవని రూరల్ ఎస్సై లక్ష్మయ్య అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించిన మోటార్లు వైర్లు పైపులు తగలబడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. వరికొయ్యలు కాల్చవద్దని అన్నారు. రైతులు వరికొయ్యలు కాలిస్తే జరిమానా విధిస్తామన్నారు. పర్యావరణం దెబ్బతినే విధంగా వరికొయ్యలు కాల్చకుండా కాంపోస్ట్ ఎరువుగా మార్చుకోవాలన్నారు. వరికొయ్యలు కాల్చకుండా వ్యవసాయ అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ విధానాలను పాటించాలని అన్నారు. వ్యవసాయ భూములలో వరి కొయ్యలు తగలబెట్టే వారి సమాచారం ఇస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నారు.



# కట్నం కింద బైక్ కొనివ్వలేదని భార్యను ఉరేసి చంపి భర్త కూడా ఆత్మహత్య...!



**హైదరాబాద్ మే 30 (సాక్ష్యం న్యూస్)** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో అదనపు కట్నం వేధింపులు ఒక నవవధువు ప్రాణాన్ని బలిగొనగా, నిందితుడైన భర్త కూడా ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన చోటుచేసుకుంది. మారేపల్లి శివారులోని ఒక మామిడితోటలో నివాసముంటున్న దాసరి అంజయ్య, అత్తింటివారు తనకు ద్విచక్రవాహనం కొనివ్వలేదన్న కోపంతో భార్య యాదమ్మను గదిలో చున్నీతో ఉరేసి దారుణంగా హత్య చేశాడు. అనంతరం ఈ హత్య కేసు ఎక్కడ పోలీసుల వరకు వెళుతుందోననే ఆందోళనతో ఘటనా స్థలానికి కొద్ది దూరంలోనే ఉన్న మామిడి చెట్టుకు ఉరేసుకుని తాను కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు. మద్యం మత్తు, క్షణికావేశం, అదనపు కట్నం కోసం వేధింపులు.. ఒక పచ్చని సంసారంలో చిచ్చు పెట్టాయి. అత్తింటివారు బైక్ కొనివ్వలేదనే చిన్న కారణంతో ఒక భర్త కిరాతకుడిగా మారాడు. కట్టుకున్న భార్యను గదిలోనే ఉరేసి దారుణంగా హతమార్చాడు. ఆ తర్వాత పోలీసు కేసు అవుతుందనే భయంతో.. తానూ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ దారుణ ఘటన శుక్రవారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారేపల్లి శివారిలోని ఒక మామిడితోటలో వెలుగుచూసింది. ఈ ఘటనతో రెండు కుటుంబాల్లోనూ తీవ్ర విషాదం అలుముకుంది. కొండాపూర్ సీఐ, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామానికి చెందిన దాసరి అంజయ్యకు, నారాయణఖేడ్ ఖమండలం సంజీవ్‌రావుపేటకు చెందిన యాదమ్మతో 11 నెలల క్రితం వివాహమైంది. వివాహం జరిగిన కొన్ని రోజుల పాటు వీరి కాపురం సజావుగానే సాగింది. అంజయ్య తన భార్య, తల్లి, సోదరుడితో కలిసి మారేపల్లి గ్రామ శివారులోని ఒక మామిడితోటను కౌలుకు తీసుకున్నాడు. ఆ తోటలోనే ఒక చిన్న తాత్కాలిక నివాసాన్ని ఏర్పాటు చేసుకుని తోటలో కాసే మామిడి పండ్లను విక్రయిస్తూ ఆ కుటుంబం జీవనం సాగిస్తోంది. అయితే, అంజయ్య కాలక్రమేణా మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో ప్రతిరోజూ భార్య యాదమ్మతో గొడవపడటం అలవాటుగా మార్చుకున్నాడు. మీ తల్లిదండ్రులు నాకు ద్విచక్ర వాహనం కొనివ్వాలని.. బైక్ తెస్తేనే నిన్ను సరిగ్గా చూసుకుంటానని తరచూ భార్యను వేధింపులకు గురిచేసేవాడు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం అంజయ్య తల్లి మామిడి పండ్లను విక్రయించేందుకు సమీపంలోని సదాశివపేట పట్టణానికి వెళ్లారు. ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరు మాత్రమే ఉన్నారు. ఆ సమయంలో మరోసారి ద్విచక్రవాహనం కొనిచ్చే విషయంపై ఇద్దరి మధ్య తీవ్రమైన వాగ్వాదం చోటుచేసుకుంది. యాదమ్మ సమాధానంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన అంజయ్య.. ఆమెపై విచక్షణారహితంగా దాడి చేసి గదిలోకి తీసుకెళ్లి ఆమె చున్నీతోనే మెడకు ఉరేసి దారుణంగా హత్య చేశాడు. భార్య యాదమ్మ ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గమనించిన అంజయ్య పోలీసు కేసు అవుతుందని, జైలుకు వెళ్లాల్సి వస్తుందని తీవ్ర ఆందోళన, భయానికి గురయ్యాడు. దీంతో తప్పు చేసినట్లు గ్రహించిన అంజయ్య.. భార్య శవం ఉన్న గది నుంచి బయటకు వచ్చి ఘటనా స్థలానికి కొద్ది దూరంలోనే ఉన్న ఒక మామిడి చెట్టుకు ఉరేసుకొని తాను కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు. మధ్యాహ్నం కుటుంబ సభ్యులు వచ్చేసరికి ఇద్దరూ శవాలై పడి ఉండటాన్ని చూసి షాక్ అయ్యారు. తోటలో దంపతుల మరణవార్త తెలియగానే స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యగౌడ్, కొండాపూర్ పోలీసు బృందంతో కలిసి ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను పరిశీలించి, క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. మృతురాలు యాదమ్మ తండ్రి సాయిలు తన కూతురిని అల్లుడు అంజయ్యే బైక్ కోసం వేధించి చంపేసాడని పోలీసులకు ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు మేరకు కొండాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు.



# తుది సమరానికి సర్వం సిద్ధం

**రెండోసారి ట్రోఫీని ముద్దాడేది ఎవరు?**

**బెంగళూరు, గుజరాత్ మధ్య తుది పోరు**

**అహ్మదాబాద్ వేదికగా అమీతుమీకి సై**

ఐపీఎల్ 2026 తుది సమరానికి సర్వం సిద్ధమైంది. అహ్మదాబాద్‌లోని ప్రతిష్టాత్మక నరేంద్ర మోదీ స్టేడియంలో నేడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు ట్రోఫీ కోసం తలపడనున్నాయి. రెండు జట్లూ తమ రెండో ఐపీఎల్ టైటిల్‌పై కన్నేయడంతో ఈ మ్యాచ్ అభిమానుల్లో మునుపెన్నడూ లేని ఉత్కంఠను రేకెత్తిస్తోంది. గుజరాత్ టైటాన్స్ జట్టుకు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఈ అహ్మదాబాద్ మైదానంతో ఒక విడదీయరాని సెంటిమెంట్ ముడిపడి ఉంది. ఇదే పిచ్‌పై 2022లో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి గుజరాత్ తన తొలి ఐపీఎల్ కప్‌ను ముద్దాడింది. మరోవైపు, సుదీర్ఘ కాలంగా అభిమానులను ఊరించిన ఆర్సీబీ, గత ఏడాది అంటే ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఇదే మైదానంలో మట్టికరిపించి 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ తొలిసారి విజేతగా నిలిచింది. ఇప్పుడు ఇరు జట్లూ తమ రెండో ట్రోఫీని గెలుచుకుని లీగ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాలని భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరు జట్ల మధ్య ఉన్న హెడ్–టు–హెడ్ రికార్డులు ఎలా ఉన్నాయో పరిశీలిస్తే ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు ఇప్పటివరకు మొత్తం 9 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. ఇందులో ఆర్సీబీ 5 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, గుజరాత్ టైటాన్స్ 4 మ్యాచ్‌ల్లో జయభేరి మోగించింది. ఈ గణాంకాలను బట్టి చూస్తే ఇరు జట్ల మధ్య పోటీ ఎంత హోరాహోరీగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. రికార్డుల పరంగా బెంగళూరు జట్టుకు స్వల్ప ఆధిక్యం ఉన్నప్పటికీ, గుజరాత్ జట్టు ఏనాడూ వారికి సులువుగా మ్యాచ్‌లను వదిలిపెట్టలేదు. ఇరు జట్లలోనూ ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగల దిగ్గజ ఆటగాళ్లు ఉండటంతో, ఈ 2026 ఫైనల్ మ్యాచ్‌లో కూడా పరుగుల సునామీతో పాటు తీవ్రమైన పోరాటం సాగడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సీజన్ లీగ్ దశలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించింది. ఆడిన 14 మ్యాచ్‌లలో 9 విజయాలు, 5 ఓటములతో మొత్తం 18 పాయింట్లు సాధించింది. మెరుగైన నెట్ రన్ రేట్ (ం0.783) కారణంగా పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుని నేరుగా క్వాలిఫయర్–1కు దూసుకెళ్లింది. యువ కెప్టెన్ రజత్ పాటిదార్ సారథ్యంలో జట్టు ఎంతో సమతుల్యంగా కనిపిస్తోంది. బ్యాటింగ్ విభాగంలో రజత్ పాటిదార్, దేవదత్ పడిక్కల్, విరాట్ కోహ్లీ నిలకడగా పరుగులు సాధిస్తుండగా, బౌలింగ్‌లో సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్ ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తిస్తున్నారు. క్వాలిఫయర్–1 లో గుజరాత్‌ను ఓడించి నేరుగా ఫైనల్‌కు చేరిన ఆర్సీబీ, ప్రస్తుత ఫామ్ ప్రకారం టైటిల్ గెలిచే బలమైన జట్టుగా బరిలోకి దిగుతోంది. మరోవైపు శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ సైతం ఈ సీజన్ లీగ్ దశలో 14 మ్యాచ్‌లలో 9 విజయాలు, 5 ఓటములతో 18 పాయింట్లు సాధించి రన్ రేట్ ఆధారంగా రెండో స్థానంలో నిలిచింది. గుజరాత్ జట్టుకు వారి టాప్ ఆర్డర్ బ్యాటింగ్ ప్రధాన బలంగా మారింది. కెప్టెన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్ అద్భుతమైన ఫామ్‌లో ఉంటూ పరుగుల వరద పారిస్తున్నారు. బౌలింగ్ విభాగంలో కాగిసో రబాడా, మహ్మద్ సిరాజ్, రషీద్ ఖాన్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లు ఉన్నారు. క్వాలిఫయర్–1 లో ఆర్సీబీ చేతిలో పరాజయం పాలైనప్పటికీ, పట్టువదలకుండా క్వాలిఫయర్–2 లో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి గుజరాత్ ఫైనల్లో అడుగుపెట్టింది. పాత పగను తీర్చుకుంటూ రెండోసారి ఛాంపియన్‌గా నిలవాలని గిల్ సేన గట్టి పట్టుదలతో ఉంది. గణాంకాల ప్రకారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు స్వల్ప ఆధిక్యం ఉన్నప్పటికీ, ఫైనల్ వంటి భారీ మ్యాచ్‌లో ఏ జట్టు ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటుందనే దానిపైనే విజయం ఆధారపడి ఉంటుంది. సొంత మైదానంలో ఆడుతుండటం గుజరాత్‌కు కలిసివచ్చే అంశమైతే, డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ ఆత్మవిశ్వాసం ఆ జట్టుకు కొండంత బలం. ఈ ఆదివారం రాత్రి అహ్మదాబాద్ వేదికగా జరగబోయే ఈ క్రికెట్ సమరంలో విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి.

## ఫైనల్ వర్షం కారణంగా రద్దయితే విజేత ఎవరు?

అహ్మదాబాద్: రెండు నెలల నుంచి ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్లైమాక్స్‌కు చేరింది. నేడు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్ జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, మాజీ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ చాలా బలమైన జట్లు. టైటిల్ పోరులో ఆర్సీబీ, గుజరాత్ జట్ల మధ్య హోరాహోరీ ఖాయమని క్రికెట్ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవైపు ఆర్సీబీ క్వాలిఫైయర్ 1 గెలిచి నేరుగా ఫైనల్‌లో చోటు దక్కించుకోగా, మరోవైపు ఎలిమినేటర్ విజేతతో రెండో క్వాలిఫైయర్ మ్యాచ్‌లో గుజరాత్ జట్టు రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి ఫైనల్ చేరింది. ఐపీఎల్‌లో మొత్తం 10 జట్లు, 70 కి పైగా మ్యాచ్‌లు, రెండు నెలలకు పైగా సాగిన పోరాటం ముగింపునకు వచ్చింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతున్న ఫైనల్ మ్యాచులో ఆర్సీబీ, గుజరాత్ తలపడనున్నాయి. ఇందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే వర్షం వస్తే విజేత ఎవరు, మే 31న అసలు మ్యాచ్ నిర్వహించే అవకాశం లేకపోతే, ఎవరు ఛాంపియన్‌గా నిలుస్తారు? అని రెండు జట్ల ఫ్యాన్స్ తెలుసుకోవాలని భావిస్తున్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ ఫైనల్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో వర్షం కురిస్తే, మే 31నే మ్యాచ్‌ను పూర్తి చేయడానికి ప్రయత్నిస్తారు. వర్షం చాలా గంటలు పడితే ఓవర్లను కుదిస్తారు. వర్షం తగ్గకపోతే విజేతను తేల్చేందుకు 120 నిమిషాల అదనపు సమయాన్ని కేటాయిస్తారు. మ్యాచ్ ఫలితాన్ని తేల్చడం కోసం కనీసం రెండు ఇన్నింగ్స్‌లలో 5 ఓవర్ల ఆటను నిర్వహించడానికి ప్రయత్నిస్తారు. అయినప్పటికీ మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాకపోతే, మే 31న మ్యాచ్‌ను నిర్వహించరు. ఆదివారం నాడు మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాకపోతే మ్యాచ్‌ను రిజర్వ్ డే కి మారుస్తారు. జూన్ 1న ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తారు. వర్షం కారణంగా రిజర్వ్ డే అంటే జూన్ 1న కూడా మ్యాచ్ జరగకపోతే రద్దు చేసినట్లు ప్రకటిస్తారు. ఆ సందర్భంలో లీగ్ స్టేజీలో పాయింట్ల పట్టిక లో మెరుగైన స్థానంలో నిలిచిన జట్టు అయిన ఆర్సీబీ విజేత అవుతుంది. పాయింట్స్ టేబుల్‌లో ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ మొదటి, రెండో స్థానంలో నిలిచాయి.





## భువనేశ్వర్ ఆర్సీబీకి అసలైన 'గేమ్ ఛేంజర్'!

ఐపీఎల్ ఫైనల్ పోరు కోసం బరిలోకి దిగేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సిద్ధంగా ఉంది. ఈ కీలకమైన మ్యాచ్‌లో కోహ్లీ, పడిక్కల్‌ల బ్యాటింగ్ ఎంత ముఖ్యమో, బౌలింగ్ దళంలోని ఒక ఆటగాడి బాధ్యత కూడా అంతే పెరిగింది. ఫైనల్ పోరులో గుజరాత్ టైటాన్స్‌ని ఓడించి కప్ గెలవాలనే స్పష్టమైన వ్యూహం ఆర్సీబీకి ఉంది. మ్యాచ్‌పై ఉత్సాహం పతాకస్థాయిలో ఉంది, అభిమానులు విజయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లాస్ట్ టైమ్ గెలవడంతో.. మళ్లీ గెలిచి.. "ఈ సాలా కప్ నందే" అనాలని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. క్రికెట్ పండితుల ప్రకారం, ఆర్సీబీ విజయాన్ని ఖాయం చేయడానికి ఫైనల్‌లో భువనేశ్వర్ కుమార్‌కి కేవలం 3 వికెట్లు మాత్రమే అవసరం. తన స్వింగ్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌లను కట్టడి చేయగల భువనేశ్వర్ కుమార్ సామర్థ్యం.. ఆర్సీబీ శిబిరంలో కొత్త ఆశలను రేకెత్తించింది. గుజరాత్ జట్టుకి బ్యాటింగ్ అతి పెద్ద ప్లస్ పాయింట్. ఆ బ్యాటింగ్ వెన్నెముకను విరిచేందుకు భువనేశ్వర్ కుమార్ వేసే మొదటి కొన్ని ఓవర్లు కీలకం కానున్నాయి. అది వర్కవుట్ అయితే.. తిరుగుండదు. ఆర్సీబీ గెలవాలంటే.. జీటీ జట్టులోని కీలక ఆటగాళ్లైన సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్, జోస్ బట్లర్ వికెట్లు తీసి తీరాలి. ఈ ముగ్గురు ఆటగాళ్లూ క్రీజులో నిలిస్తే, జీటీ భారీ స్కోర్లు సాధించడం సులభం. అందువల్ల, భువనేశ్వర్ కుమార్ తన తెలివైన బౌలింగ్‌తో వారిని త్వరగా ఔట్ చేస్తే, జీటీ జట్టు విజయగాథ గోవిందే అవుతుందనడంలో సందేహం లేదు. ఈ ఉత్కంఠ భరితమైన ఫైనల్.. గుజరాత్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనుంది. టాస్ గెలవాలన్న కెప్టెన్ నిర్ణయం మ్యాచ్ గమనాన్ని మార్చగలదు. అహ్మదాబాద్ పిచ్ ఫాస్ట్ బౌలర్లకు ఎక్కువ సహకారం అందించే అవకాశం ఉంది. ఆదివారం మే 31 నాడు సాయంత్రం 7 గంటలకు టాస్ జరగనుండగా, మ్యాచ్ 7.30 గంటలకు ప్రారంభమవుతుంది. యావత్ భారతదేశం ఈ మ్యాచ్‌ను వీక్షించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తోంది. గతంలో జరిగిన మ్యాచ్‌లో జీటీపై ఆర్సీబీకి ఉన్న రికార్డును పరిగణనలోకి తీసుకుంటే, ఈసారి సిల్వర్ టీమ్ ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. జట్టు ఐక్యత, ఆటగాళ్ల ఫామ్ ఆర్సీబీని ఫేవరెట్ టీమ్‌గా మార్చాయి. ఫైనల్ ఒత్తిడిని తట్టుకుని, తమ అసలైన ఆటను ప్రదర్శించగలిగితే, ట్రోఫీ కచ్చితంగా బెంగళూరుకే దక్కుతుంది. భువనేశ్వర్ కుమార్‌పై జట్టు మొత్తానికీ నమ్మకం ఉంది. అతను కొత్త బంతితో వేసే ప్రతీ బంతీ.. జీటీ బ్యాట్స్‌మెన్‌లకు మింగలేని వేడి నూనెలా ఉంటుంది. ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ల బలహీనతలను అర్థం చేసుకుని బౌలింగ్ చేసే భువనేశ్వర్ కుమార్ సామర్థ్యమే ఈ టైటిల్ మ్యాచ్‌కు మలుపు కానుంది. జట్టులోని ఇతర బౌలర్లు కూడా భువనేశ్వర్ కుమార్‌కు మంచి సహకారం అందిస్తే, ఆర్సీబీ విజయ మార్గం సుగమం అవుతుంది. చాలా మంది క్రికెట్ విశ్లేషకులు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆర్సీబీ జట్టు బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్ విభాగంలో కూడా క్రమశిక్షణ చూపిస్తే, జీటీ జట్టు ఆటగాళ్లు కోరుకున్నన్ని పరుగులు చేయలేరు. భువి 3 వికెట్లు తీస్తే, అది జీటీ ఓటమికి దారితీస్తుందని పండితులు కచ్చితంగా చెబుతున్నారు. బెంగళూరు అభిమానులు కూడా భువి మ్యాజిక్ కోసం ప్రార్థిస్తున్నారు. ఆర్సీబీకి ఈ ఫైనల్ కేవలం ఒక ఆట మాత్రమే కాదు, ఇది ఒక భావోద్వేగం. స్టేడియంలో అభిమానుల సముద్రం ఉంటుంది. భువనేశ్వర్ కుమార్ తన బౌలింగ్ దాడితో జీటీ కీలక ఆటగాళ్లను త్వరగా అవుట్ చేసి, విజయానికి పునాది వేయగలిగితే, ఆర్సీబీ ఫైనల్ కప్‌ను గెలుచుకోవడం ఖాయం. ఐతే.. హోంగ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరుగుతోంది కాబట్టి.. గుజరాత్ టైటాన్స్ కూడా ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉంటారు. స్టేడియంలో ఆ రాష్ట్ర ఫ్యాన్స్.. వారికి బూస్ట్ ఇస్తారు. అయినప్పటికీ ఆర్సీబీ భువీ ప్లాన్ వర్కవుట్ చేస్తే, గెలుపు తలుపు తట్టినట్లే.

## 5 ఏళ్ల వయసులోనే మొదలైన ప్రయాణం

ఐపీఎల్ 2026 సీజన్‌లో క్రికెట్ అంటే పెద్దగా తెలియని వాళ్ళను కూడా ఆకర్షించిన ఒకే ఒక్క కుర్రాడు వైభవ్ సూర్యవంశీ. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేసి సంచలనం సృష్టించిన ఈ 15 ఏళ్ల కుర్రాడి బ్యాటింగ్‌కు యావత్ క్రికెట్ ప్రపంచం ఫిదా అయింది. అలాగే నిన్న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన క్వాలిఫైయర్ 2 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓడిపోయినప్పటికీ, వైభవ్ మాత్రం 47 బంతుల్లో 96 రన్స్ చేసి మరోసారి తన సత్తా చాటాడు. ఈ 15 ఏళ్ల పవర్ హిట్టర్ వైభవ్ సూర్యవంశీ స్వస్థలం బీహార్ అని అందరికీ తెలిసిందే. ఇక తండ్రి చిన్నప్పుడే తన పరిధిలో క్రికెట్ ఆటను అలవాటు చేశాడు. అయితే అతని క్రికెట్ ప్రయాణం ఏ పెద్ద కార్పొరేట్ అకాడమీలోనో ప్రారంభం కాలేదు.



ముజఫర్‌పూర్‌లోని ఒక సాధారణ ముఖర్జీ సెమినరీ మైదానంలో అతని పునాది పడింది. రంజీ ఆటగాడు, వైభవ్ మొదటి కోచ్ అయిన అతుల్ ప్రియంకర్ తెలిపిన వివరాల ప్రకారం కేవలం 5 ఏళ్ల వయసులోనే వైభవ్ తన వద్దకు క్రికెట్ నేర్చుకోవడానికి వచ్చాడట. దాదాపు 3 ఏళ్ల పాటు అక్కడ అకాడమీలోనే ప్రాక్టీస్ చేసిన తర్వాత మెరుగైన వసతుల కోసం, ఇంకా పెద్ద ఆటగాళ్లతో ఆడటం కోసం తాజ్‌పూర్ వెళ్లాల్సి వచ్చింది. ఇక అక్కడ కోచ్ మనీష్ ఓజా దగ్గర తన ఆటను మరింత మెరుగుపరుచుకున్నాడు. వైభవ్‌కు ఆటలో ఉన్న అతి పెద్ద బలం ఎవరికీ భయపడకుండా ఆడే తత్వం అని కోచ్ అతుల్ చెబుతున్నాడు. క్రీజులో ఉన్నప్పుడు బౌలర్ ఎవరు, అతని రికార్డు ఏంటి అనే విషయాలను వైభవ్ అస్సలు పట్టించుకోడట. ఈ సీజన్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ లాంటి వరల్డ్ క్లాస్ బౌలర్ల బౌలింగ్‌లో కూడా అతను ఏమాత్రం భయపడకుండా భారీ సిక్సర్లు కొట్టిన విధానమే అందుకు నిదర్శనం. కేవలం బంతిని మాత్రమే చూసి ఆడటం అతని స్టైల్ అని, అవుట్ అవుతానేమో అనే భయం అతనికి చిన్నప్పటి నుంచి అస్సలు లేదని అతుల్ స్పష్టం చేశాడు. కేవలం టీ20 ఫార్మాట్‌లో మాత్రమే కాకుండా వైభవ్‌కు టెస్ట్ క్రికెట్‌లో కూడా మంచి పట్టు ఉందని కోచ్ అతుల్ గుర్తు చేశాడు.

# ఆర్‌సీబీతో ఫైనల్లో మాకు ఆ అడ్వాంటేజ్..

## గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ధీమా

ఐపీఎల్ 2026 సీజన్ ముగింపునకు వచ్చేసింది. ఆదివారం అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. రెండు టీమ్స్ కూడా తమ రెండో ఐపీఎల్ టైటిల్ పై కన్నేశాయి. ఈ మెగా ఫైనల్ కు




ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడాడు.

కెప్టెన్ గా తన మొదటి ఐపీఎల్ ట్రోఫీకి అడుగు దూరంలో ఉన్నా, తనపై ఎలాంటి ఎక్స్‌పెక్టేషన్స్ ప్రెజర్ లేదని అతడు స్పష్టం చేశాడు. అహ్మదాబాద్ గ్రౌండ్ తమకు హోం పిచ్ కావడం వల్ల ఇక్కడి వికెట్, గ్రౌండ్ కండిషన్స్ పై పూర్తి అండర్‌స్టాండింగ్ ఉందని గిల్ తెలిపాడు. ఇక్కడ గెలవడానికి ఎలాంటి క్రికెట్ ఆడాలో తమకు బాగా తెలుసని, ఈ ఫెమిలియారిటీ తమకు ఖచ్చితంగా ప్లస్ పాయింట్ అవుతుందని చెప్పాడు. క్వాలిఫైయర్ 2 లో రాజస్థాన్ ను ఓడించి అహ్మదాబాద్ చేరిన తమకు ట్రావెలింగ్ వల్ల కొంచెం అలసట ఉన్నా, ఫైనల్స్ అనేది పూర్తిగా మెంటల్ గేమ్ అని అతడు అన్నాడు. మానసికంగా ఏ టీమ్ స్ట్రాంగ్ గా ఉంటే ఆ జట్టుదే విజయం అని అతడు వివరించాడు. క్వాలిఫైయర్ 1 లో ఆర్‌సీబీ చేతిలో ధర్మశాలలో ఎదురైన ఘోర పరాజయాన్ని తాము మర్చిపోయామని హింట్ ఇచ్చాడు. మిగతా టీమ్స్ లాగా మొదటి బంతి నుంచే హిట్టింగ్ చేయకుండా, వికెట్లు కాపాడుకుంటూ చివర్లో స్కోర్ పెంచే తమ ఓల్డ్ స్కూల్ బ్యాటింగ్ అప్రోచ్ ను గిల్ డిఫెండ్ చేసుకున్నాడు.

మ్యాచ్ లో గెలవడం మాత్రమే ముఖ్యం తప్ప, అది ఎలా సాధించామనేది మేటర్ కాదని అన్నాడు. పిచ్ స్లోగా ఉన్నప్పుడు సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోర్ బోర్డును రన్ చేయడం అవసరమని చెప్పాడు. తక్కువ డాట్ బాల్స్ ఆడే టీమ్ కే ఎక్కువ స్కోర్ చేసే ఛాన్స్ ఉంటుందని అతడు అభిప్రాయపడ్డాడు. తన ఓపెనింగ్ పార్ట్‌నర్ సాయి సుదర్శన్ తో కలిసి ఇలాంటి సాలిడ్ ఫౌండేషన్ వేయడానికే ట్రై చేస్తానని చెప్పాడు. కొత్త బంతితో బౌలింగ్ చేసేటప్పుడు బ్యాటర్లకు కష్టంగా ఉండే టెస్ట్ మ్యాచ్ గుడ్ లెంగ్త్ ను తమ బౌలర్లు పక్కాగా వాడుతున్నట్లు గిల్ వివరించాడు. క్వాలిఫైయర్ 2 లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని కట్టడి చేయడానికి తాము వాడిన బౌన్సర్ల స్ట్రాటజీ అద్భుతంగా వర్కవుట్ అయిందని అతడు గుర్తు చేశాడు. సూర్యవంశీ 96 రన్స్ చేసినా, తమ బౌలర్లు వేసిన బౌన్సర్ల కచ్చితత్వం వల్ల అతడు ఫ్రీగా ఆడలేకపోయాడని చెప్పాడు. ఇంత పర్ఫెక్ట్ బౌన్సర్లు తాను ఏ టి20 మ్యాచ్ లోనూ చూడలేదని, అదే బౌలింగ్ ప్లాన్ ను ఫైనల్ లో కూడా రిపీట్ చేసి ఆర్‌సీబీని కట్టడి చేస్తామని అతడు సవాల్ విసిరాడు.

# యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించేందుకు "టీఎఫ్‌సీసీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ – 2026" నిర్వహిస్తున్నాం

## టీఎఫ్‌సీసీ ఛైర్మన్ డా. ప్రతాని రామకృష్ణ గౌడ్

చిత్ర పరిశ్రమలో కొత్త ప్రతిభను ప్రోత్సహించేందుకు తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ) ముందుకొచ్చింది. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ



దినోత్సవాన్ని పురస్కరించుకుని "టీఎఫ్‌సీసీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ – 2026" ను టీఎఫ్‌సీసీ ఛైర్మన్ డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ ప్రకటించారు. ఈ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు. 5 నుంచి 25 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిలింలను ఔత్సాహిక దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణులు పంపవచ్చు. ఎంట్రీలను జూన్ 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. జ్యూరీ ఎంపిక చేసిన విజేతలకు జూన్ 21న హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్నామని, ఇకపై ప్రతి ఏడాది దీన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం సినీ పరిశ్రమలో గుర్తింపు పొందిన పలువురు హీరోలు, దర్శకులు షార్ట్ ఫిలింల నుంచే తమ ప్రయాణాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్‌లో బెస్ట్ స్టోరీ, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ హీరో, బెస్ట్ హీరోయిన్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ కో–ఆర్టిస్ట్, బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సినిమాటోగ్రాఫర్, బెస్ట్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, బెస్ట్ సపోర్టింగ్ యాక్ట్రెస్, జ్యూరీ అవార్డు, బెస్ట్ ప్రొడ్యూసర్, బెస్ట్ జర్నలిస్ట్ (ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా), బెస్ట్ ఫోటో జర్నలిస్ట్, బెస్ట్ కెమెరామెన్ తదితర దాదాపు 20 విభాగాల్లో అవార్డులు అందజేస్తామని తెలిపారు. కొత్త ప్రతిభావంతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. టీఎఫ్‌సీసీ వైస్ ఛైర్మన్ గురురాజ్ మాట్లాడుతూ, కొత్త టాలెంట్‌ను వెలుగులోకి తీసుకురావడంలో డా. రామకృష్ణ గౌడ్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా ఫెస్టివల్ నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. టీఎఫ్‌సీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్సాఖాన్ మాట్లాడుతూ, షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ద్వారా ఎంతోమందికి తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభిస్తోందని చెప్పారు. ఇప్పటికే ఎంట్రీలు రావడం ప్రారంభమైందని, జూన్ 13లోపు తమ చిత్రాలను పంపాలని కోరారు. టీఎఫ్‌సీసీ వైస్ ఛైర్మన్ అల్లా భక్షు మాట్లాడుతూ, ఇతర ఫెస్టివల్స్ భారీ ఎంట్రీ ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో ఉచితంగా అవకాశం కల్పించడం విశేషమని తెలిపారు. షార్ట్ ఫిలింల ద్వారా అనేకమంది నటీనటులు, దర్శకులు ఎదిగారన్నారు. టీఎఫ్‌సీసీ కోఆర్డినేషన్ కమిటీ సెక్రటరీ ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, కొత్తవారిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ఫెస్టివల్‌ను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. దర్శకులు, నటులు, సాంకేతిక నిపుణులు తమ ఎంట్రీలను పంపి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. టీఎఫ్‌సీసీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ – 2026 కొత్త ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే వేదికగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# 'మన డాక్టర్ బాబే' సినిమాని అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను

### టీజర్ లాంచ్ ఈవెంట్‌లో వీఎన్ ఆదిత్య

### 'మన డాక్టర్ బాబే' కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లా ఉంటుంది టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శ్రీ స్కంద



శరణ్య–సుధీక్ష సమర్పణలో స్కంద ఫిల్మ్స్ బ్యానర్ మీద 'మన డాక్టర్ బాబే' అనే సినిమాని కృతాక్షి నిర్మిస్తున్నారు. ఈ మూవీతో శ్రీ స్కంద హీరోగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాకి చలపతి కుమార్ పువ్వల స్టోరీ, స్క్రీన్ ప్లే అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం నాడు టీజర్‌ను విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వీఎన్ ఆదిత్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ .. ''మన డాక్టర్ బాబే' టీజర్ ఆద్యంతం వినోదభరితంగా ఉంది. ఇలాంటి మంచి కామెడీ సినిమాలు రావాలి.

టైటిల్‌లో డాక్టర్, మన అని పదాలు అంటే కచ్చితంగా హిట్ అవుతుంటాయి. ఇలాంటి ప్రాజెక్టులకు తోడుగా నిలబడిన అలీ గారు, రాజీవ్ కనకాల గారికి థాంక్స్. ఏవీఎస్ గారి కూతురు శాంతి గారు మళ్లీ కం బ్యాక్ ఇవ్వడం ఆనందంగా ఉంది. ఈ సినిమాని అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. శ్రీ స్కంద మాట్లాడుతూ .. ''మన డాక్టర్ బాబే' టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ మూవీలోని ప్రతీ ఒక్కరూ మన సినిమా అని అనుకుని ఎంతో సపోర్ట్ చేశారు. చలపతి గారు అన్నీ తానై చేశారు. అన్ని బాధ్యతల్ని భుజానికెత్తుకున్నారు. ఇది చాలా మంచి కథ. ఇలాంటి సెన్సిటివ్ పాయింట్‌ను జాగ్రత్తగా తెరకెక్కించాం.

టీజర్ చూసి కేవలం యూత్ సినిమా అని అనుకోకండి. ఇది కంప్లీట్ ఫ్యామిలీ మూవీ. క్లైమాక్స్ వరకు నవ్వుతూనే ఉంటారు. ఈవీవీ గారు, జంధ్యాల గారి సినిమాల్ని చూసినట్టుగా ఉంటుంది. ఈ మూవీకి హీరో కథ. నేను ఓ ఆర్టిస్ట్‌ని మాత్రమే. ప్రతీ ఫ్యామిలీ ఈ చిత్రానికి కనెక్ట్ అవుతుంది. ఆల్రెడీ నేను ఈ చిత్రాన్ని చూశాను. మంచి సినిమా చేశాను అనే ఫీలింగ్ అయితే నాకు కలిగింది. నా మొదటి సినిమాలోనే అలీ గారు, రాజీవ్ కనకాల గారు, శాంతి గారు, కోటేశ్వరరావు వంటి గొప్ప వారితో నటించే అవకాశం లభించింది. కెమెరామెన్ కిషోర్ గారు నిజంగా అద్భుతం చేశారు. మా రైటర్ ఆర్కే గారు మంచి కథ, డైలాగ్స్ అందించారు. మనోజ్ గారి మ్యూజిక్ అందరినీ కదిలిస్తుంది' అని అన్నారు. నటుడు అలీ మాట్లాడుతూ .. ''మన డాక్టర్ బాబే' సినిమాలో స్కంద చాలా చక్కగా నటించారు. చలపతి అందరి నుంచి మంచి నటనను రాబట్టుకున్నారు. ఈ సినిమా మంచి విజయం సాధించాలి. ఈ బ్యానర్‌కు మంచి సక్సెస్ రావాలి. కొత్తగా వచ్చే వారికి హిట్లు వస్తే.. మళ్లీ మళ్లీ సినిమాలు తీస్తుంటారు. ఓ సినిమా వల్ల ఎన్నో కుటుంబాలు బతుకుతుంటాయి. చిన్న సినిమాల్ని ఆడియెన్స్ ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. దర్శకుడు చలపతి కుమార్ మాట్లాడుతూ .. ''మన డాక్టర్ బాబే' టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు. వీఎన్ ఆదిత్య గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. ప్రభు గారు, సురేష్ గారు నన్ను ఎంతగానో సపోర్ట్ చేస్తుంటారు. స్కంద గారి వల్లే ఈ సినిమా మొదలైంది. ఆయన్ను చూసిన రోజే మంచి హీరో అవుతారని అనుకున్నాను. స్కంద గారు, కృతాక్షి గారు నిర్మాతలుగా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఆర్కే రైటర్ ఈ కథను చాలా బాగా డెవలప్ చేశారు. ప్రతీ సీన్‌కు ఆడియెన్స్ కచ్చితంగా నవ్వుతారు. ఇలాంటి కాన్సెప్ట్‌కి ఓ చిన్న లేయర్ ఉంటుంది. ఆ లేయర్‌ను దాటలేదు. ఫక్తు ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉంటుంది. చివరకు థియేటర్ నుంచి కన్నీటి చెమ్మతో బయటకు వెళ్తారు. మా మూవీకి మీడియా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మంచి సినిమా చూశామనే ఫీలింగ్ ప్రేక్షకులకు కలుగుతుంది. నాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన అలీ గారు, రాజీవ్ కనకాల, ఇతర ఆర్టిస్టులందరికీ థాంక్స్' అని అన్నారు. నిర్మాత కృతాక్షి మాట్లాడుతూ .. ''మన డాక్టర్ బాబే' టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా సినిమాకి అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



# ఛాట్ బస్టర్స్ గా దూసుకెళ్తున్న "చెన్నై లవ్ స్టోరీ" మూవీ సాంగ్స్, జూలైలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న సినిమా

హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా "కలర్ ఫోటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్ లో రూపొందుతున్న సినిమా "చెన్నై లవ్ స్టోరీ". ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. మెలొడీ బ్రహ్మ మణిశర్మ "చెన్నై లవ్ స్టోరీ" సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన సాంగ్స్ మ్యూజిక్ లవర్స్ ఆదరణతో ఛాట్ బస్టర్స్ గా మారుతున్నాయి. ఫస్ట్ సింగిల్ 'తొలి ప్రేమేం తోపు కాదే..' ఇప్పటికే హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకోగా, రీసెంట్ గా ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి చేతుల మీదుగా రిలీజ్ చేసిన సెకండ్ సింగిల్ 'వదలనే..' పాట కూడా ఇన్ స్టంట్ గా సక్సెస్ అయ్యింది. ఇలా రిలీజ్ చేసిన ప్రతి పాట ప్రేక్షకుల ఆదరణ పొందుతూ "చెన్నై లవ్ స్టోరీ" సినిమా మ్యూజికల్ గా బ్లాక్ బస్టర్ జర్నీ చేస్తోంది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. జూలైలో ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# పులి-మేకతో రోజా రీ ఎంట్రీ

సీనియర్ నటి, ఫైర్ బ్రాండ్ రోజా సెల్వమణి ఒకప్పుడు తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రోజా.. రాజకీయాల్లోకి వచ్చాకా సినిమాలు తగ్గించారు. ఇక తాజాగా రోజా తమిళ్ సినిమాలో రీఎంట్రీ ఇచ్చారు. దాదాపు 12 ఏళ్ళ తరువాత ఆమె నటిస్తోన్న చిత్రం లెనిన్ పాండియన్. ఈ సినిమా తెలుగులో పులి మేక అనే పేరుతో రిలీజ్ కానుంది. డి.డి. బాలచంద్రన్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించారు. ఈ చిత్రంలో గంగై అమరన్, దర్శన్ గణెళిశన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే పులి మేక చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం గ్రామీణ నేపథ్యం, రాజకీయాలు, మరియు పోలీసు వ్యవస్థ చుట్టూ తిరిగే ఒక పవర్‌ఫుల్ సామాజిక డ్రామాగా రూపొందింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఒక సామాన్య రైతు స్వేచ్ఛగా జీవించలేకపోతున్నాడనే బలమైన సంభాషణతో




ఈ ట్రైలర్ మొదలయ్యింది. ఇంకోపక్క కానిస్టేబుల్ గా హీరో ఎన్ని అవమానాలు పడుతున్నాడో చూపించారు. పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్లపై జరిగే అణిచివేత, ఉన్నతాధికారుల అహంకారం, మరియు మట్టి మాఫియా వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. చట్టం, న్యాయం, మరియు అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా జరిగే పోరాటమే ఈ సినిమా కథగా తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రోజా ఒక వయస్సు మళ్ళిన మహిళగా కనిపించారు. మరి ఈ చిత్రంతో రోజా రీఎంట్రీ ఎలా ఉండబోతుందో చూడాలి.

# వారణాసి స్టిల్స్ లీక్.. జక్కన్న మౌనం

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న




చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై అభిమానులు, సినీ వర్గాల్లో ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇటీవల విడుదలైన టీజర్‌తో ఈ చిత్రం ప్రేక్షకులను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లబోతోందనే సంకేతాలు మరింత బలపడ్డాయి. అయితే సినిమా షూటింగ్ ఎంత వేగంగా సాగుతోందో, అంతే వేగంగా లీకుల సమస్య కూడా చిత్రబృందాన్ని వెంటాడుతోంది. ముఖ్యంగా రాజమౌళి సినిమాల విషయంలో భద్రతా చర్యలు అత్యంత కట్టుదిట్టంగా ఉంటాయని పేరుంది. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాల సమయంలో కూడా లీకులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం వరుసగా కొన్ని విజువల్స్ బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలల క్రితం మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్న కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్రబృందంపై రాజమౌళి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని యూనిట్ సభ్యులను హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత కొంతకాలం పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, తాజాగా మరోసారి లీకుల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల చిత్రీకరించిన ఉగ్రభట్టి గుహల నేపథ్యంలోని కీలక సన్నివేశాలకు సంబంధించిన కొన్ని విజువల్స్ సోషల్ మీడియాలో దర్శనమివ్వడంతో అభిమానులు ఆశ్చర్యానికి గురయ్యారు.

ఈ దృశ్యాలు సినిమా కథలో కీలక భాగంగా భావిస్తున్న నేపథ్యంలో వాటి లీక్ కావడం యూనిట్‌కు ఆందోళన కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది నెటిజన్లు ఈ లీకులు ఉద్దేశపూర్వకంగా బయటకు వచ్చినవై ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు లీకైన సన్నివేశాలు తుది చిత్రంలో ఉండకపోవచ్చని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొందరు మాత్రం రాజమౌళి తనదైన శైలిలో పరిస్థితిని హ్యాండిల్ చేస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారని భావిస్తున్నారు.

# జీ5లో ట్రెండింగ్ టాప్-1గా 'డ్రింకర్ సాయి'

## ధర్మ మహేష్ నటనకు ప్రేక్షకుల ప్రశంసలు

ధర్మ మహేష్ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించిన



చిత్రం 'డ్రింకర్ సాయి'. "బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్" అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలై యూత్, మాస్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఓటీటీలోనూ తన విజయయాత్రను కొనసాగిస్తోంది. జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం ప్రస్తుతం ఫ్రీ ఆన్ జీ5 విభాగంలో టాప్–1 ట్రెండింగ్ మూవీగా దూసుకుపోతూ ప్రేక్షకుల ఆదరణను సొంతం చేసుకుంటోంది. ముఖ్యంగా ఈ సినిమాలో హీరో ధర్మ మహేష్ కనబరిచిన అద్భుత నటన ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ప్రశంసలు అందుకుంటోంది. భావోద్వేగాలు, ప్రేమ, ఆవేశం, బాధ, తిరుగుబాటు స్వభావం వంటి విభిన్న కోణాలను ఆయన ఎంతో సహజంగా పండించారని ఆడియెన్స్ అభిప్రాయపడుతున్నారు. సినిమా మొత్తం తన భుజాలపై మోస్తూ పాత్రలో పూర్తిగా లీనమైన ధర్మ మహేష్ నటన ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమాలో ఒక సాధారణ యువకుడి జీవితంలో జరిగే పరిణామాలను, అతని ప్రేమ, ఆత్మగౌరవం, భావోద్వేగ సంఘర్షణలను ధర్మ మహేష్ ఎంతో నేచురల్‌గా నటించారు. కొన్ని కీలక సన్నివేశాల్లో ఆయన ఎక్స్‌ప్రెషన్స్, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. అందుకే థియేటర్లలో మంచి పేరు తెచ్చుకున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో మరింత పెద్ద స్థాయిలో ఆదరణ పొందుతోంది. అలాగే ఈ చిత్రంతో బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా దుబాయ్‌లో జరిగిన గామా అవార్డ్ అందుకున్నారు ధర్మ మహేష్. హీరోయిన్‌గా నటించిన ఐశ్వర్య శర్మ తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఆమెకు ధర్మ మహేష్‌తో ఉన్న కెమిస్ట్రీ సినిమాకు మరో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే రీతూ చౌదరి, పోసాని కృష్ణ మురళీ, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, భద్రం, కిర్రాక్ సీత, ఫన్ బకెట్ రాజేష్, రాజ ప్రజ్వల్ తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేసి కథను మరింత బలపరిచారు. టెక్నికల్‌గా కూడా 'డ్రింకర్ సాయి' మంచి మార్కులు సాధించింది. దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి కథను నేటి యువతకు కనెక్ట్ అయ్యే విధంగా తెరకెక్కించడంలో విజయం సాధించారు. ముఖ్యంగా భావోద్వేగాలు, ప్రేమ కథ, వినోదం వీటన్నింటినీ బ్యాలెన్స్ చేశారు. నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా నిర్మాణ విలువలను మెరుగ్గా అందించారు. ఇక సంగీత దర్శకుడు శ్రీవసంత్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు ప్రత్యేక బలం అయ్యాయి. విడుదలైనప్పటి నుంచి ఈ చిత్రంలోని పాటలు సంగీత ప్రియులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. కథలోని భావోద్వేగాలను మరింత ప్రభావవంతంగా ప్రేక్షకులకు చేరవేయడంలో సంగీతం కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం జీ5లో టాప్ ట్రెండింగ్ స్థానాన్ని దక్కించుకున్న 'డ్రింకర్ సాయి'కి వస్తున్న స్పందన చూస్తుంటే, ధర్మ మహేష్ నటనకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ప్రశంసలు ఆయన కెరీర్‌లో ఈ సినిమాను ఒక ప్రత్యేక మైలురాయిగా నిలబెడుతున్నాయి. ఓటీటీ ప్రేక్షకులు భారీగా వీక్షిస్తున్న నేపథ్యంలో 'డ్రింకర్ సాయి'కి రోజురోజుకీ మరింత ఆదరణ పెరుగుతుండటం విశేషం. ప్రస్తుతం జీ5లో ఫ్రీగా అందుబాటులో ఉన్న ఈ చిత్రాన్ని ఇంకా చూడని వారు తప్పకుండా చూడాలని టీమ్ కోరుకుంటోంది.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380